# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com ఆంధ్రప్రదేశ్
RNI No:APBIL/2013/50718



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జ్లు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,137 | పేజీలు -12 | ఆదివారం - 15 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


### ఫలించిన దౌత్యం.. హోర్ముజ్ దాటనున్న మరిన్ని భారత ట్యాంకర్లు




భారత నౌకలకు త్వరలోనే సురక్షిత మార్గం లభిస్తుందని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శుక్రవారం సూచించారు ఈ నౌకల భద్రతను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తోంది

### గ్యాస్ కష్టాలు: పనుల్లేక సొంతూళ్లకు వలస కూలీలు




తిరువనంతపురం: దేశాన్ని ఎల్పీజీ కొరత అతలాకుతలం చేస్తోంది. వంట గ్యాస్ దొరక్క వందలాది హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడటంతో మరో పెను సంక్షోభం తెరపైకి వచ్చింది. ఉపాధి కోల్పోయిన వేలాది మంది వలస కార్మికులు తమ సొంత రాష్ట్రాలకు తిరుగుపయనం అవుతున్నారు. కేరళలోని హోటల్ రంగం ప్రధానంగా పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలపైనే ఆధారపడి నడుస్తోంది. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటం, మరోవైపు రంజాన్ పండుగ

### మోదీపై మరోసారి ప్రేమ కురిపించిన ట్రంప్.. త్వరలో భారత్‌కు వస్తానని సందేశం




ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. భారత్, భారత ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ, త్వరలోనే దేశంలో పర్యటించే అవకాశం ఉందని సూచనప్రాయంగా తెలిపారు. ఇండియా టుడే కాన్క్లేవ్ 2026 సదస్సులో ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త,

## గ్రామీణ మహిళలు ఉద్యోగార్థులు కాదు.. ఉద్యోగ సృష్టికర్తలు కావాలి : మంత్రి సీతక్క

భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైంది

ఆదివాసీ కుటుంబం నుంచి ప్రజాసేవలోకి..




హైదరాబాద్: బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాల ఫలితమని మంత్రి సీతక్క అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అవకాశాల వల్లే ఈ మార్పు సాధ్యమైందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ వార్తలు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

- గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష
- రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశాం
- రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు
- గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు




హైదరాబాద్, : గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఇవాళ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా

### యుద్ధ ప్రభావం ప్రజలపై పడకుండా మేం చూస్తుంటే, కాంగ్రెస్ భయాందోళనలు సృష్టిస్తోంది: మోదీ తీవ్ర ఆగ్రహం

జాతీయ ప్రయోజనాల విషయంలో ఆ పార్టీ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.


నిరాశతో దుస్తులు చింపుకోవడం తప్ప వారికి మిగిలిందేమీ లేదు

అబద్ధాలు చెప్పి ప్రజలను ఎలా తప్పుదారి పట్టించాలో తెలుసని ఎద్దేవా చేశారు

అసోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీని ఎప్పుడో తరిమి కొట్టారని కితాబిచ్చారు.

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి భారతీయుల్లో ఆందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంద




### సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్




### గ్యాస్ సరఫరా, వినియోగంపై పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు

గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే

ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారు

ఆసుపత్రులు, హాస్టళ్లు, గృహ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పయ్యావుల కేశవ్ తెలిపారు

### ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి




- తాడేపల్లిలో లక్ష్మీపార్వతి మీడియా సమావేశంలో మాట్లాడారు
- కూటమి అధికారంలోకి వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయి
- మహిళలపై ఎమ్మెల్యేలే అత్యాచారాలు చేస్తున్నారని ఆమె అన్నారు

## మాట ఇచ్చాం.. పనులు చేస్తాం.. గిరిజనులకు పవన్ కల్యాణ్ భరోసా!

### ‘గిరిజనులతో మాటామంతి’ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు

- ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది
- ‘డోలి మోత’లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మార్పు మొదలు కావాలి
- మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం
- సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు




అమరావతి: ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన ‘గిరిజనులతో మాటామంతి’ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ‘డోలి మోత’లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మార్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ‘సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు, కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం, పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం, కానీ నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి

### అప్పర్ కృష్ణా ప్రాజెక్టు ఏపీపై పోరుకు కర్ణాటక వ్యూహం




- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలను బలంగా ఎదుర్కొనేందుకు కర్ణాటక సిద్ధమైంది
- మార్చి 17న ఢిల్లీలో రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు జలవనరుల శాఖ మంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు
- శనివారం బాగల్‌కోట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.
- “ట్రిబ్యునల్ ఆదేశాల మేరకే మాకు కేటాయించిన నీటి వాటాను వినియోగించు కోవడానికి ప్రాజెక్టు పనులు చేస్తున్నాం

### అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన




రాజధాని గ్రామాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు

గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి

ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 30,000 మంది కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు

## మాదారం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం

-మాజీ ఎం పీ టీ సీ భాగం రూప నాగేశ్వరావు , సర్పంచ్ ఉమా నరేష్ నేతృత్వంలో



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 14 : సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయతీ కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ నందు చిన్నరులకు మాదారం సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ , గ్రామ మాజీ ఎం పీ టీ సీ భాగం రూప నాగేశ్వరావు ఆధ్వర్యంలో చిన్నరులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో కేరింతాలతో ఘనంగా అక్షరాబ్యాసం చేయించడం జరిగింది. పిల్లలు మంచి నడవడికతో విద్య ను అభ్యశించి ఉన్నత స్థాయిలోకీ రావాలని ఇరువురు అన్నారు . సర్పంచ్ ఉమా నరేష్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలోనీ పిల్లలను టైం కు తీసుకు రావాలని వారికీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టిక ఆహారం అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యధోరణి చూపకుండా వారి ఎదుగుదాలకు కృషి చెయ్యాలని.... అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆట పాటలు వారి మానసిక ఉల్లాసం కోసం అంగన్వాడీ కేంద్రానికి కావలసిన ఆటలా వస్తువులు , బొమ్మలను , అభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తాను అనీ సర్పంచ్ ఉమా నరేష్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ అనంతమ్మ , గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు అజ్మీర శారద , అజ్మీర రజిని , వంకుడోత్ భారతి , అజ్మీర బాలాజీ , చాగంటి ప్రతీమ , గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పార్లమెంటరీ గ్రూప్‌లో ఖమ్మం ఎంపీకి చోటు



ఖమ్మం:( లోకల్ గైడ్) భారత్‌స్విట్జర్లాండ్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యుడిగా రఘురాం రెడ్డిన్యూ ఢిల్లీ: ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి అంతర్జాతీయ పార్లమెంటరీ స్థాయిలో కీలక బాధ్యత దక్కింది. భారత్‌స్విట్జర్లాండ్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యుడిగా ఆయనను లోక్‌సభ స్పీకర్ నామినేట్ చేశారు. ప్రస్తుత 18వ లోక్‌సభ కాలానికి సంబంధించి భారత్ మరియు స్విట్జర్లాండ్ దేశాల మధ్య పార్లమెంటరీ స్నేహ సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో ఈ ఫ్రెండ్షిప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ వెల్లడించింది.ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ కాన్ఫరెన్స్ నుంచి ఎంపీ రఘురాం రెడ్డికి అధికారికంగా సమాచారం పంపించారు. ఈ గ్రూప్ ద్వారా రెండు దేశాల పార్లమెంటరీ సభ్యుల మధ్య పరస్పర సహకారం, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

### కీలక బాధ్యత పట్ల పలువురి హర్షం..

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డికి ఈ అంతర్జాతీయ పార్లమెంటరీ గ్రూప్‌లో సభ్యత్వం లభించడం పట్ల ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మాదారం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం

-మాజీ ఎం పీ టీ సీ భాగం రూప నాగేశ్వరావు , సర్పంచ్ ఉమా నరేష్ నేతృత్వంలో



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 14 : సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయతీ కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ నందు చిన్నరులకు మాదారం సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ , గ్రామ మాజీ ఎం పీ టీ సీ భాగం రూప నాగేశ్వరావు ఆధ్వర్యంలో చిన్నరులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో కేరింతాలతో ఘనంగా అక్షరాబ్యాసం చేయించడం జరిగింది. పిల్లలు మంచి నడవడికతో విద్య ను అభ్యశించి ఉన్నత స్థాయిలోకీ రావాలని ఇరువురు అన్నారు . సర్పంచ్ ఉమా నరేష్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలోనీ పిల్లలను టైం కు తీసుకు రావాలని వారికీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టిక ఆహారం అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యధోరణి చూపకుండా వారి ఎదుగుదాలకు కృషి చెయ్యాలని.... అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆట పాటలు వారి మానసిక ఉల్లాసం కోసం అంగన్వాడీ కేంద్రానికి కావలసిన ఆటలా వస్తువులు , బొమ్మలను , అభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తాను అనీ సర్పంచ్ ఉమా నరేష్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ అనంతమ్మ , గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు అజ్మీర శారద , అజ్మీర రజిని , వంకుడోత్ భారతి , అజ్మీర బాలాజీ , చాగంటి ప్రతీమ , గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి మార్చి14:(లోకల్ గైడ్ తెలంగాణ)సిద్ధిపేట అర్బన్ మండలం రంగధాంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నంగునూరు మండలం రాజగోపాల్‌పేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలలో జరుగుతున్న ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఎస్ఎస్‌సి2026 బోర్డు మార్గదర్శకాల ప్రకారం పరీక్షలను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా విధులు నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.పరీక్ష గదుల్లో ఎలాంటి పుస్తకాలు, చార్టులు లేదా ఇతర సమాచార పత్రాలు ఉండకూడదని, ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు అనుమతించరాదని, పూర్తిగా తనిఖీ చేసిన తరువాతే విద్యార్థులను లోపలికి అనుమతించాలని తెలిపారు.అదేవిధంగా పరీక్షా కేంద్రం పరిసరాల్లో సెక్షన్ 144 అమలు చేయడంతో పాటు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## నర్మేట పల్లె ప్రకృతి వనం నర్సరీని పరిశీలించిన కలెక్టర్



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి మార్చి14:(లోకల్ గైడ్ తెలంగాణ) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం నంగునూరు మండలంలోని నర్మేట గ్రామంలో గల పల్లె ప్రకృతి వనం నర్సరీలో మొక్కల పెంపకం ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నర్సరీ నిర్వహణ పనులు, గ్రామంలో ఉన్న వీధి కుక్కల సర్వే మరియు వాక్సినేషన్ ప్రక్రియ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.నర్సరీలో పెంచుతున్న మునగ, గులాబీ, గన్నేరు, కానుగ, అడవి తంగేడు మొక్కలను పరిశీలించారు. మొక్కల పెంపకంలో సహజ సిద్ధంగా లభించే ఎరువులను మాత్రమే వినియోగించాలని సూచించారు. మునగ మొక్కలను హాస్టళ్లు మరియు పాఠశాలలకు సరఫరా చేయాలని తెలిపారు. అలాగే కానుగ మొక్కల పెంపకాన్ని పెంచాలని, ఇవి వేసవికాలంలో కూడా చల్లని వాతావరణాన్ని కల్పించడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.వేసవి కాలం కావున మొక్కలకు సకాలంలో నీరు అందించాలని, నర్సరీలను ఎల్లప్పుడూ శుభ్రంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే సీజన్‌కు అవసరమైనంత మొక్కలు పెంచేందుకు అవసరమైన మెటీరియల్‌ను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. గ్రామంలో నాటిన ప్రతి మొక్క జీవించేలాగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# టెలికాం కంపెనీల '28 రోజుల' మాయాజాలం - సామాన్యుడి జేబుకు చిల్లు

### -డేటా మిగిలితే మరుసటి రోజుకు ఎందుకు ఇవ్వరు...?

### -సీ పీ ఐ (ఎం ఎల్ ) ఎన్ డీ వైరా ఇంచార్జ్ భుక్యా శివ నాయక్ నిలదీత




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 14 : టెలికాం కార్పొరేట్ కంపెనీలు నెలవారీ ప్లాన్ల పేరుతో సామాన్య వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నాయని సీ పీ ఐ ( ఎం ఎల్ )న్యూ డెమోక్రసీ వైరా ఇంచార్జ్ భుక్యా శివ నాయక్ ధ్వజమెత్తారు. శనివారం కారేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెలికాం రంగంలో జరుగుతున్న అక్రమాలను వినియోగదారుల దోపిడీని తీవ్రంగా ఖండించారు. ఆయన ప్రధానంగా లేవనెత్తిన అంశాలు:

క్యాలెండర్ ప్రకారం నెలకు 30 లేదా 31 రోజులు ఉండగా, కంపెనీలు కేవలం 28 రోజులనే నెలగా పరిగణించడం పక్కా ప్లాన్ ప్రకారం జరుగుతున్న మోసం. దీనివల్ల సామాన్యుడు ఏడాదికి 12 సార్లు కాకుండా, అదనంగా 13వ సారి రీఛార్జ్ చేయాల్సి వస్తోంది. ఇది కోట్లాది మంది వినియోగదారుల నుంచి వేల కోట్ల రూపాయలను దోచుకోవడమే.మిగిలిన డేటా ఏమౌతోంది...? వినియోగదారులు 1.5+దీ లేదా 2+దీ డేటాకు పూర్తి డబ్బులు చెల్లిస్తున్నారు. కానీ ఆ రోజు వాడగా మిగిలిన డేటాను అర్ధరాత్రి 12 గంటలకు తుడిచిపెట్టడం వెనుక అంతర్యమేమిటి డబ్బులు చెల్లించినప్పుడు, మిగిలిన డేటాను మరుసటి రోజుకు ( డేటా రోలవర్ ) ఎందుకు బదిలీ చేయరు.ఇది కచ్చితంగా వినియోగదారులను వంచించడమే.

ఇన్‌కమింగ్ కాల్స్ నిలిపివేత " ఫోన్ నాది.. సిమ్ నాది " నెట్‌వర్క్ వాడుతున్నందుకు డబ్బు కడుతున్నాను. బ్యాలెన్స్ లేనప్పుడు అవుట్‌గోయింగ్ ఆపడం సహజం కానీ ఇన్‌కమింగ్ కాల్స్ కూడా బ్లాక్ చేయడం ఏ చట్టంలో ఉంది? అని ఆయన ప్రశ్నించారు. రీఛార్జ్ చేయలేదన్న సాకుతో కస్టమర్లను నెట్‌వర్క్ నుంచి కట్ చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు.

### డిమాండ్లు :-

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి టెలికాం కంపెనీల ఈ 28 రోజుల దోపిడీని అరికట్టాలి.**

ప్రతి ప్లాన్ కచ్చితంగా 30 రోజుల కాలపరిమితితో ఉండాలి.మిగిలిపోయిన డేటాను మరుసటి రోజు వాడుకునే సౌకర్యం కల్పించాలి. ఇన్‌కమింగ్ కాల్స్ నిలిపివేసే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి.టెలికాం రంగంలో పారదర్శకత పెంచాలని, లేనిపక్షంలో సామాన్య ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని శివ నాయక్ హెచ్చరించారు

# మార్చి 17నచేతి వృత్తిదారుల మహాధర్నా.

### ఇందిరాపార్క్ ధర్నా జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ.

### రాష్ట్ర బడ్జెట్ లో వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 14 . (లోకల్ గైడ్).తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27సం.ము ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో చేతి వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని,గత బడ్జెట్ లో కేటాయించిన నిధులు మార్చి చివరి వరకు మొత్తం ఖర్చు పెట్టాలని, సమన్వయ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ లెల్లెల బాలకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలోనిదొడ్డి కొమరయ్య భవన్ లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినారు.పోస్టర్ ఆవిష్కరణ అనంతరం లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు అమలు చేయాడం లేదు, ప్రతి సంవత్సరం బడ్జెట్లో 25 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం బాధాకరం అన్నారు, వృత్తిదారుల రాష్ట్ర కార్పొరేషన్, ఫెడరేషన్ లకు గత సంవత్సరం బడ్జెట్ లో కేటాయింపులే తక్కువ ఉన్నాయని అవి కూడా ఖర్చు చేయలేదని అన్నారు. ఈ సంస్థలు పేరుకు మాత్రమే ఉన్నాయని, వీటికి నిధులు విధులు ఎలాంటి కేటాయింపులు లేవని, వీటితో వృత్తిదారులకు ఎలాంటి ఉపయోగం జరగడం లేదని అన్నారు. కేటాయించిన 1018 కోట్లు ఈనెల చివరి వరకు విడుదల చేసి ఖర్చు చేయాలన్నారు.2026-27 బడ్జెట్ లో వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీసీ సబ్ ప్లాన్ చట్టం చేయాలని,బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని, వర్గీకరణ చేయాలని,వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే వృత్తిదారుల మహా ధర్నాకు కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు,మత్స్యకారులు, గొర్రెలు, మేకల పెంపకం దారులు, రజక వృత్తిదారులు,విశ్వకర్మ వృత్తిదారులు వడ్రంగి, ఇనుము పని, బంగారం, ఇత్తడి, శిల్పాలు చెక్కుట,క్షౌర వృత్తిదారులు, మేదర, దూదేకుల, కుమ్మరి, దాసరి, సగర, ఉప్పర,బట్రాజులు, బోయ, పూసల, టైలర్, బ్యాండు, వాయిద్య, ఒగ్గు, మందహెచ్చుల, దుబ్బుల కొలుపు, పడపోత్ర, గంగిరెద్దుల, జెట్టి, ఏనూటి తదితర సాంస్కృతిక వృత్తులవారు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు

మురారి మోహన్ , మత్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చిరుమల భిక్షం, ఇటికాల ఉపేందర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకు పెద్దులు మత్య కారుల సంఘం జిల్లా నాయకులు రుద్రాక్ష రామచంద్ర, మల్ల మహేష్, నరేష్, శశిధర్, నార్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల నరసింహ యాదవ్ కుటుంబాన్ని టీపీసీసీ ఓబీసీ కన్వీనర్ కేతురి వెంకటేష్ పరామర్శ



మహబూబ్నగర్ మార్చ్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)జడ్చర్లకు చెందిన నరసింహ యాదవ్ భారత యువజన కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్తగా పనిచేస్తున్నారు. ఫిబ్రవరి 20, 2026న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ( ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ) వేదికగా ఆయన సహా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు.నిరసనలో వారు చొక్కాలు (షర్ట్స్) విప్పి టీ-షర్టులపై మోడీ, ట్రంప్ ఫోటోలు, వంటి స్లోగన్లతో ప్రదర్శన చేశారు. ఈ చర్యను భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై "రాజీ" అని విమర్శించారు.ఈ నిరసన కారణంగా ఢిల్లీ పోలీసులు వెంటనే స్పందించి, నరసింహ యాదవ్ (తెలంగాణ నుంచి), కృష్ణ హరి (బిహార్ నేషనల్ సెక్రటరీ), కుందన్ యాదవ్ (బిహార్ స్టేట్ సెక్రటరీ), అజయ్ కుమార్ (యూపీ స్టేట్ ప్రెసిడెంట్) సహా నలుగురిని అరెస్టు చేశారు. తర్వాత పటియాలా హౌస్ కోర్టు వారిని 5 రోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. కేసులో రియాటింగ్, కాన్స్పిరసీ వంటి సెక్షన్లు రిజిస్టర్ చేశారు.ఈ ఘటనపై జాతీయ యువజన కాంగ్రెస్ నాయకత్వం (ఉదయ్ భాను చిబ్ సహా) పాల్గొన్నది, తర్వాత ఆయన్ని కూడా అరెస్టు చేశారు. నిరసన రాజకీయంగా సంచలనం రేపింది, ప్రధాని మోడీ సహా ఇతరుల నుంచి విమర్శలు వచ్చాయి.మీరు పేర్కొన్నట్లు, జాతీయ యువజన కాంగ్రెస్ తరఫున నరసింహ యాదవ్ కుటుంబాన్ని టీపీసీసీ ఓబీసీ కన్వీనర్ కేతురి వెంకటేష్, జిల్లా యాదవ యువజన సంఘం అధ్యక్షుడు నాచ శ్రీనివాస్ యాదవ్ తదితర నాయకులు పరామర్శించారని తెలుస్తోంది.

## బహుజన రాజ్యాధికార యుద్ధభేరి సభను జయప్రదం చేయండి

### మాన్యవర్ కాన్సిరాం స్ఫూర్తితో బహుజన రాజ్యాధికార సాధనకు కృషి చేయాలి



భద్రాచలం, లోకల్ గైడ్ : బీఎస్పీ రాష్ట్ర నాయకుడు కర్రి కృష్ణ భద్రాచలం పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఎస్పీ రాష్ట్ర నాయకుడు హాజరై ఆయన మాట్లాడుతూ, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వివక్షకు గురవుతున్న వర్గాలను ఐక్యం చేసి బహుజన వాదాన్ని ముందుకు తీసుకెళ్లి బహుజన రాజ్యాధికార సాధనకు కృషి చేసిన మహోన్నత నాయకుడు మాన్యవర్ కాన్సిరాంమని పేర్కొన్నారు. మార్చి 15వ తేదీన కాన్సిరాం జయంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్‌లో "బహుజన రాజ్యాధికార యుద్ధభేరి సభ" నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాన్సిరాం స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలు బహుజన రాజ్యాధికార సాధన కోసం కంకణబద్ధులై పనిచేయాలని కోరారు. సమాజంలో ఎవరు ఎంత ఉన్నారో వారికి అంత వాటా దక్కాలని గొప్ప నినాదంతో, "సర్వజనహితాయ సర్వజన సుఖాయ" అనే లక్ష్యంతో బహుజన్ సమాజ్ పార్టీ ముందుకు సాగుతోందన్నారు. బహుజన ఉద్యమం ఎవరికి వ్యతిరేకం కాదని, సమాజంలో సమానత్వం నెలకొల్పడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ పూలే, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుర్రాల దుర్గాభవాని, భద్రాచలం అసెంబ్లీ అధ్యక్షుడు కొండా చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వంగూరి వాచకం -నవరత్నాలు



1. మనసు పొరల అరలలో
దాగిన ఊసుల నిధులు
కలసి అరిసె మురిస్తే
అద్భుత వినోదాల విందులు.

2.ఘనమైన గతం
తలచుకుంటే మనసు పులకరించు
మనసైన మనుషులు
కలుసుకుంటే ఆత్మీయ పులకరింపు.

3.హక్కుల ఆస్వాదనకై
పరిగెత్తే వేల
బాధ్యతల బరువు
చూసి జడిసే వేల.

4.అయినోళ్ల సంబంధాలు
వికటిస్తే కుటుంబమే రణక్షేత్రం
ఐదూళ్లైనా ఈయనని
ప్రకటిస్తే అయ్యిందిగా కురుక్షేత్రం.

5.ఇంట్లో నిండుకున్న సరుకులేవో
వెతికి చూస్తున్నావా వంటింట్లో
ఇప్పుడైనా ఎప్పుడైనా పనికొచ్చేవి
స్వాగతిస్తాయిగా సూపర్ మార్కెట్లో.

6.అతిగా ఊహించి
హైరానా పడెదవేలా
ప్రతీ సమస్య
ప్రపంచ యుద్ధం కాదుగా.

7.దించుకుంటే తొలగిపోయేది
తలమీది బరువు
పంచుకుంటే పలుచబడేది
మనసులోని బరువు.

8.వాయిదాలపై
ఎందుకంత మోజు
ఫాయిదాలను
చేస్తావేల క్లోజ్.

9.ఒళ్ళు చేసి డల్లుగా ఉంటే
వచ్చేను చూడు ప్రయాస
కాళ్లు కదిపి నడుస్తుంటే
కలిగేను కదా కులాసా.

**వంగూరి గంగిరెడ్డి**
**9652286270**
**షాద్ నగర్**

## ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు....

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం(: లోకల్ గైడ్ )విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలిమొదటి రోజు పరీక్షకు 99.88 శాతం విద్యార్థులు హాజరురాజేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాల, మౌంట్ ఫోర్ట్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ఖమ్మం ,జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రకాష్ నగర్ రోడ్ లోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రాలలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూలి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగు నీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్ష గదుల్లో వెలుతురు, త్రాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని ధైర్యం చెప్పారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, బాధ్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.శనివారం జిల్లాలో జరిగిన పదవ తరగతి పరీక్షకు 99.88 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని, 16 వేల 962 విద్యార్థులకు గాను మొత్తం 16 వేల 941 మంది విద్యార్థులు హాజరు అయ్యారని తెలిపారు. జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో సంబంధిత అధికారులు వెంట ఉన్నారు.

## రంజాన్ పండుగ సందర్బంగా ప్రజా ప్రభుత్వం తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి




ఖమ్మం:( లోకల్ గైడ్) ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డుల ముస్లిం కుటుంబాలకి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న తోఫా కిట్ల పంపకం ఈ రోజు వరంగల్ క్రాస్ రోడ్ లోని మసీద్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధి గా రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి గారు, మున్సిపల్ చైర్మన్ పోకబత్తిన అనిత గారు, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ గారు పాల్గొని మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ముస్లిం కుటుంబలకి ప్రభుత్వం తరుపున తోఫా కిట్లు అందించారు. ఈ సందర్బంగా దయాకర్ రెడ్డి గారు ముస్లిం సోదర సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. అలానే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి దివంగత శ్రీ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముస్లిం మైనారిటీ లకు రిజర్వేషన్ కల్పించిన విషయం ఈ సందర్బంగా గుర్తుచేసుకున్నారు. ఏ పథకం అమలు చేయాలి అన్న అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లనే అవుతుంది అని, రాబోయే రోజుల్లో ముస్లిం మైనారిటీ కి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి వక్క హామీ నేరవేరుస్తారు మన శ్రీనన్న అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కౌన్సిలర్ లు వెంపటి ఉమా, బానోత్ దివ్య,బుర్ర మహేష్, కడవ నవీన్, బానోత్ ప్రసాద్, రాజ్యాంగ పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాధిక్ అలీ,పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, నూకల రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేషి రెడ్డి వెంపటి సురేష్, వెంపటి రవి,ఎండ్ హుస్సేన్,బానోత్ కిషోర్, హరి, రంజిత్ నాయక్ ముస్లిం సోదర సోదరిమణులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా


-పేరి వెంకట్ రెడ్డికి ఘన సన్మానం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ మయూరి నగర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఉమ్మడి పాలమూరు జిల్లా ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పేరి వెంకట్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం ఐక్యవేదిక తాత్కాలిక అధ్యక్షులు కె. కోటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని పేరి వెంకట్ రెడ్డి ఉపాధ్యాయ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర స్థాయి బాధ్యతలు చేపట్టడం గర్వకారణమని తెలిపారు. ఆయనకు శాలువా, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాగే సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సభ్యులు ఆకాంక్షించారు. ఇదే కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి మియాపూర్ ఎం.ఎన్.నగర్‌లో కుటుంబంతో నివాసం ఉంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్న శర్మందా అనే వ్యక్తి గత నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించగా, అతని కుటుంబానికి ఉమ్మడి పాలమూరు జిల్లా ఐక్యవేదిక తరఫున రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఐక్యవేదిక నాయకులు, సభ్యులు, మయూరి నగర్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాల విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తాటి

తగు చర్యలకై డిమాండ్!



అశ్వారావుపేట లోకల్ గైడ్ :దమ్మపేట మండలంలోని గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు శనివారం పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై అక్కడ చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల భోజనశాలను, నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించారు. హాస్టల్ నిర్వహణ తీరుపై అసహనం వ్యక్తం చేసిన తాటి వెంకటేశ్వర్లు, వార్డెన్ మరియు మిడ్ డే మీల్స్ వర్కర్లకు కీలక సూచనలు చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దు. వారిని మీ కన్నబిడ్డల్లా భావించి, నాణ్యమైన మరియు ఆరోగ్యకరమైన భోజనం అందించాలని ఆయన పేర్కొన్నారుఅనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 పాఠశాలల్లో అస్థవ్యస్థ పరిస్థితులు నెలకొన్నాయని, గత కొన్ని నెలల్లోనే 127 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోనే సుమారు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయని, విద్యార్థుల ప్రాణాలంటే ఈ ప్రభుత్వానికి లెక్క లేకుండా పోతోందని దుయ్యబట్టారు. వందలాది మంది విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నా ప్రభుత్వం మొద్దునిద్ర వీడటం లేదని, ఇప్పటికైనా హాస్టళ్లలో వసతులు మెరుగుపరచాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఒక వైపు ఉచిత కంటి వైద్య శిబిరాలు

మరోవైపు వినూత్న ఆలోచనలతో ప్రజల వద్దకే (వ్యాధి నిర్ధారణ) పరీక్షలు.

మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ముఖ్యం.

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 14 .(లోకల్ గైడ్) మునుగోడు నియోజకవర్గంలో నివసించే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవ కార్యక్రమాలు చేపట్టారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . దాంట్లో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా సొంత ఖర్చుతో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ కంటి ఆపరేషన్లు చేయిస్తున్నారు.. ఇప్పటివరకు 12 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 9034 మందికి కంటి పరీక్షలు జరిపి 1970 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి పరీక్షలు చేయించారు... వీరిలో రెండు కండ్లు ఆపరేషన్ చేయించుకున్న వాళ్ళు చాలామందే ఉన్నారు.. కంటిచూపు సమస్యతో తమ పనులు కూడా తాము చేసుకోలేని స్థితిలో ఉన్న వృద్ధులకు మహిళలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు వారి కండ్లలో వెలుగులు నింపుతున్నాయి..

**ఉచిత కంటి వైద్య శిబిరాలలో మరో ముందడుగు.**

ల్యాబ్ ఆన్ వీల్స్ తో ప్రజల వద్దకే (వ్యాధి నిర్ధారణ) పరీక్షలు.

ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలలో పరీక్షలు చేయించుకోవడానికి వస్తున్న కొంతమందికి వివిధ కారణాలవల్ల కంటి ఆపరేషన్లు చేయలేకపోతున్నారు డాక్టర్లు.. ఈ పరిస్థితిని అర్థం చేసుకొని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు... ఇతర ఏ అనారోగ్య సమస్యలు ఉన్న కూడా వాటిని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల దగ్గరే పరీక్షించే విదంగా మొబైల్ ల్యాబ్ కం ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తున్నారు.. కంటి పరీక్షలతో పాటు ఇతర పరీక్షలు కూడా ఈ మొబైల్ ల్యాబ్ కం ఆసుపత్రిలో చేస్తారు.. వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి డాక్టర్ల సలహా మేరకు అవసరమైతే వారికి ఏ ఏ మందులు వాడాలనే సూచనలు కూడా ఇస్తారు.. దీంతో ఇప్పటివరకు కేవలం కంటి పరీక్షలకే పరిమితమైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు శిబిరానికి వచ్చిన పేషెంట్ ఏ ఏ వ్యాధుల వల్ల ఇబ్బంది పడుతున్నాడనే సమాచారాన్ని కూడా ఈ మొబైల్ ల్యాబ్ కం ఆసుపత్రి ద్వారా నిర్ధారణ చేసుకోవచ్చు.నేడే 13 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం. మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండల గ్రామ ప్రజలకు ఇప్పటికే ఒకసారి నాంపల్లి మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 1028 మందికి పరీక్షలు జరిపి వారిలో 229 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు... మరోసారి మునుగోడు లోని క్యాంపు కార్యాలయం ఆవరణలో ఆదివారం నాంపల్లి మండల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నుండే మొబైల్ ల్యాబ్ కమ్ ఆసుపత్రి సేవలు కలిపిస్తున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ... తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ నియోజకవర్గంలోని నిరుపేదలు అనారోగ్యంతో బాధపడకుండా ఉండాలని, వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాల ఆరోగ్యంగా ఉంటాయని, కుటుంబాల ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందనే నాణుడి ని నిజం చేస్తున్నారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

## ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా పదవ తరగతి పరీక్షలు సవ్యంగా నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 14. (లోకల్ గైడ్) ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా పదవతరగతి పరీక్షలు సవ్యంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు .శనివారం పదవతరగతి పరీక్షలు ప్రారంభం కాగా, నల్గొండ జిల్లా కేంద్రం లోని సైంట్ ఆల్ఫాన్స్,నల్గొండ మండలం దోమలపల్లి జెడ్ పి హెచ్ ఎస్,మునుగోడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అన్ని కేంద్రాలలో విద్యార్థుల హాజరు,గైర్హాజరు వివరాలను సంబంధిత పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లను అడిగి తెలుసుకున్నారు.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీరు ఏర్పాటు చేయాలని,వేసవి దృష్ట్యా కుండలలో చల్లటి నీరు ఉంచాలని,టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.విద్యార్థులను ప్రధాన గేట్ వద్ద పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రంలోకి పంపించాలని చెప్పారు.ప్రశ్నపత్రాలు,జవాబు పత్రాల డిపాజిట్ ను పోలీస్ భద్రతతో డిపాజిట్ చేయాలని ఆదేశించారు.పరీక్ష కేంద్రాలవద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రంలోకి ఇతరులేవరు వెళ్లకుండా చూడాలని అన్నారు.పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల జీరాక్స్ కేంద్రాలు మూసివేసేలా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు.జిల్లాలో ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగరాదని,పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు.

## నూతన 'ఫుడ్ కోర్ట్' హోటల్ ప్రారంభోత్సవానికి -ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి ఆహ్వానం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 14 : కారేపల్లి: సింగరేణి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన " ఫుడ్ కోర్ట్ " హోటల్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సిద్ధమయ్యారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాల్సిందిగా కోరుతూ, వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ని శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఫుడ్ కోర్ట్ యజమాని ధరావత్ సుమంత్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండల కేంద్రంలో ఆధునిక సౌకర్యాలతో వెలుస్తున్న " ఫుడ్ కోర్ట్ " స్థానికులకు నాణ్యమైన రుచులను అందించడమే కాకుండా, స్థానికంగా ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హనుమంతరావు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మీర హేమ్లా , అజ్మీర నరేన్ , అజ్మీర రవి , హట్కర్ రాంబాబు , అజ్మీరా అంకుష్ , అజ్మీరా బాబు , ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.నూతనంగా ప్రారంభం కానున్న ఈ " ఫుడ్ కోర్ట్ " సింగరేణి మండల వాసులకు కొత్త రుచులను , ఉత్తమ వాతావరణాన్ని అందిస్తుందని , దీని ప్రారంభోత్సవం మండల ప్రజలకు పండుగ వాతావరణాన్ని తీసుకువస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు .

## రంజాన్ సందర్భంగా 'ఈద్ కా తోఫా' బట్టల పంపిణీ

-ముస్లిం సోదరులకు అండగా నిలిచిన మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని ఆనంద్ నగర్ కాలనీలో ఉన్న అల్ జమల్ అల్ హరిరీ మసీదు వద్ద శనివారం "ఈద్ కా తోఫా" పేరిట బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ పాల్గొని ముస్లిం సోదర సోదరిమణులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం సోదరభావం, సేవాభావం, పంచుకునే సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్నారు. పేద, అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా పండుగ ఆనందం మరింత పెరుగుతుందని తెలిపారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించేందు కు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వహీద్ ఖాన్, సలీం, మజారుద్దీన్, ఫెరోజ్, సమీర్, అబ్బాస్, మతీన్, అసఘర్, యాకుబ్, నవీద్, మునీర్ ఖాన్, ఇక్బాల్, జాఫర్ అలీ, సలీం భాయ్, అజ్మాత్, మొహ్మద్ వసీం తదితరులు పాల్గొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ముస్లిం సోదర సోదరిమణులకు పండుగ ఆనందాన్ని పంచడం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

## అప్పాయిగూడెం అభివృద్ధి కై - ఎమ్మెల్యే కు విన్నతిపత్రం -సర్పంచ్ దండు ప్రవీణ్ , ఎస్ ఎన్ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 14 : కారేపల్లి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ లోనీ గ్రామ లా అభివృద్ధి కై ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు విన్నతీ పత్రం అందించిన సర్పంచ్ దండు ప్రవీణ్ , ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు ఎస్ ఎన్ నాయక్. గ్రామ పంచాయతీ లోనీ నూతన సీ సీ రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పడేలా నిధులను తక్షణమే , ప్రణాళిక బద్ధంగా మంజూరు చేయవల్సిందిగా ఎమ్మెల్యే ను కోరడం జరిగింది . ఈ కార్యక్రమం లో గ్రామస్తులు హార్జ్య , లాక్మా , ప్రవీణ్ , రాందాస్ , భీముడు , తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలి. ఆర్థికంగా వారి సొంతకాళ్లపై వారు నిలబడాలి.

మహిళలకు ఆర్థికంగా

ఎదిగేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు

కల్పిస్తాం.

మహిళా సంఘాలుగా ఏర్పడితే

ప్రభుత్వం ద్వారా రుణాలు ఇస్తాం .

రాష్ట్ర రోడ్లు, భవనాలు,

సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 14. (లోకల్ గైడ్). మహిళలను పురుషులతో సమానంగా, ఆర్థికంగా ఎదిగేలా చురుకుగా తయారు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు .శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని సెట్విన్ సంస్థలో కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ పొందిన 116 మంది మహిళలకు కుట్టు మిషన్లను,సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఎవరు ఖాళీగా ఉండవద్దని, పట్టుదలతో ఏదో ఒక కోర్సులో శిక్షణ పొంది స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెట్విన్ శిక్షణ సంస్థ ను రాష్ట్రంలోనే నంబర్ వన్ సంస్థగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సంస్థ ద్వారా ఇప్పటివరకు 27 కోర్సులలో 1250 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ పొందిన మహిళలు సంఘాలుగా ఏర్పాటయితే వారు స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ద్వారా రుణాలు ఇప్పిస్తామని, అలాగే స్కూలు విద్యార్థుల యూనిఫాం కుట్టే పనిని సంఘాలకే అప్పచెబుతామని మంత్రి తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం వద్ద న్యాక్ శిక్షణ సంస్థ ఏర్పాటు చేసి దాని ద్వారా కూడా శిక్షణ ఇస్తున్నామని, 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంలో ఉందని, అలాగే నూతన కలెక్టరేట్ కూడా నిర్మాణంలో ఉందని, ఇవన్నీ పూర్తయితే ఎలక్ట్రీషన్, ప్లంబర్ తదితర కోర్సులలో శిక్షణ పొందిన వారికి ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు. అలాగే కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్లుగా నియమిస్తామని మంత్రి వెల్లడించారు. నల్గొండ సెట్ విన్ ద్వారా ఇంకా మరిన్ని కోర్సులను ఏర్పాటు చేయాలని, అందరికీ పని చూయించాలని, మహిళలు ఎప్పుడు చురుకుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పిల్లల చదువు, అభివృద్ధికి మహిళలు ,పురుషులు కలిసి పని చేస్తేనే సాధ్యమవుతుందని అన్నారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ త్వరలోనే మూసి ప్రక్షాళన చేపట్టనున్నామని, మూసి వల్ల భూగర్భ జలాలు కలుషితమై నల్గొండ జిల్లాలోని 30 లక్షల మంది ప్రజలు బాధపడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మొదటి దశలో 21 కిలోమీటర్లు, రెండవ దశలో మరో 21 కిలోమీటర్లు మూసి ప్రక్షాళనకు టెండర్లు పిలువైన ఉన్నదని , ప్రభుత్వం చేపట్టిన ఈ మంచి కార్యక్రమానికి ప్రతిపక్షాలు ఎవరు అడ్డుపడవద్దని కోరారు .డిండి ప్రాజెక్టు పై మంత్రి మాట్లాడుతూ గతంలో చెప్పిన ప్రకారం డిండి ప్రాజెక్టు టెండర్లు పిలిచి వెంటనే పనులు ప్రారంభించాలని రాష్ట్ర నీతిపారుదల శాఖ మంత్రి కి ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నాయిపుణ్యభివృద్ధి ద్వారా స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో గతంలో కేవలం జంట నగరాగాలకు మాత్రమే పరిమితమైన సెట్విన్ ను జిల్లాలకు విస్తరించడం జరిగిందని, ప్రతి సంవత్సరం 25,000 మందికి శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఇంట్లో ఖాళీగా ఉండకుండా ఏదో ఒక కోర్సులో శిక్షణ పొందాలని, సెట్విన్ ద్వారా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధి చూసుకోవాలని, స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యులు గారు చేరితే బ్యాంకు నుండి రుణాలు ఇప్పిస్తామని, 10 నుండి 15 మంది ముందుకు వస్తే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కింద సహకారం అందిస్తామని, ప్రభుత్వం ద్వారా యూనిఫార్మ్ కుట్టించే అవకాశం తో పాటు, ఇతర ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. రాబోయే కాలంలో ఈవి వాహనాలు ,ఆటో ట్రాలీలకు మంచి డిమాండ్ ఉందని, ఇలాంటివన్నీ నేర్చుకోవాలని, నేర్చుకున్న శిక్షనను వదిలివేయకుండా ఉద్యోగాలు చూసుకోవాలని తెలిపారు. సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, తదితరులు మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి కుట్టుమిషన్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, సెట్విన్ ప్రిన్సిపల్ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



చర్ల : లోకల్ గైడ్ :భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల మండలం ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్ల మండలంలోని 45 కుటుంబాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యంలో కన్నతండ్రిని వేధించిన కొడుకులు కేసు నమోదు చేసిన చిన్నకోడూరు పోలీసులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి14(లోకల్ గాడి తెలంగాణ) ఆస్తి రాసిచ్చిన అనంతరం కన్నతండ్రి, తల్లిని పట్టించుకోకుండా కనీసం తిండి కూడా పెట్టకుండా వేధిస్తున్న ఇద్దరు కొడుకులపై చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన కొండి నారాయణరెడ్డి (94) కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు రాజిరెడ్డి సిద్దిపేటలో వ్యాపారం చేస్తుండగా, చిన్న కుమారుడు పరమేశ్వర్ రెడ్డి గంగాపూర్ గ్రామంలో వ్యవసాయం చేస్తున్నాడు. నారాయణరెడ్డి తనకు ఉన్న 7 ఎకరాల భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా చెరి 3½ ఎకరాలు చొప్పున రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు.వయస్సు పైబడటంతో తమను చూసుకుంటారని భావించి ఆస్తి అప్పగించగా, కొడుకులు మాట మార్చారని నారాయణరెడ్డి తెలిపారు. తమను ఒక పాత ఇంట్లో ఉంచి కనీస సౌకర్యాలు కల్పించకుండా, సరిగ్గా తిండి కూడా పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రశ్నిస్తే బూతు మాటలతో దూషిస్తూ, చంపుతామని బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.విషయం తెలుసుకున్న సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూరు ఎస్సై చంద్రమోహన్ మానవత్వంతో స్పందించారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌కు రాలేని పరిస్థితిలో ఉండటంతో అధికారులు స్వయంగా నారాయణరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన ఫిర్యాదును స్వీకరించారు.నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులను వేధించడం చట్టరీత్యా నేరమని, బాధ్యులైన ఇద్దరు కొడుకులపై కేసు నమోదు చేసి చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీను తెలిపారు.

## పండగలా పబ్లిక్ ఎగ్జామ్స్ త్రివేణి డైరెక్టర్ వీరేంద్ర చౌదరి



ఖమ్మం( లోకల్ గైడ్)ఈరోజు నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగబోతున్న పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ రాయబోతున్న త్రివేణి విద్యార్థులకు డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి శుభాకాంక్షలు తెలియజేస్తూ పరీక్షలలో చక్కని ప్రతిభ కనబరిచి,ఇంతకాలం పాఠశాలలో నేర్చుకున్న మరియు అనేక పరీక్షలు రాసిన అనుభవంతో చక్కగా రాయాలని, మంచి మార్కులు తెచ్చుకోవాలని తన సందేశం ద్వారా తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి ఖమ్మం విద్యార్థులు గత 22 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా అనేక ర్యాంకులు సాధించి అత్యుత్తమ సంస్థగా నిలబడిందని ఈ సంవత్సరం విద్యార్థులు కూడా అదే పేరును కొనసాగించాలని మళ్లీ త్రివేణి కి మంచిర్యాంకు ఇవ్వాలని ఆకాంక్షించారు. పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థులు మరియు ఇంతకాలం పరీక్షల కోసం వారిని సిద్ధం చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఇంచార్జ్ దగ్గరుండి వారికి మనోధైర్యాన్ని చెబుతూ చక్కగా రాసి మంచి ఉత్తీర్ణతతో, మంచి మార్కులు,మంచి ర్యాంకు సాధించి తద్వారా వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ పదవ తరగతి ఇంచార్జ్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మొదటి రోజు ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్ష



చర్ల : లోకల్ గైడ్ :రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం చర్ల మండలంలోని పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా ప్రారంభమై విజయవంతంగా ముగిశాయి. విద్యార్థులు ఉదయం నుంచే పరీక్షా కేంద్రాలకు చేరుకుని సమయానికి పరీక్ష రాశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు సజావుగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు.మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యాశాఖ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. విద్యార్థులకు తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు కూడా అందుబాటులో ఉంచారు. మొదటి రోజు జరిగిన పరీక్ష సులభంగా ఉందని విద్యార్థులు తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఎంఈవో రమణ మాట్లాడుతూ, పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా పరీక్షలు రాయాలని, క్రమశిక్షణ పాటించాలని సూచించారు. మిగతా పరీక్షలు కూడా ఇదే విధంగా ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# కొండాపూర్ మండలంలో రూ.68 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్

లోకల్ గైడ్/ సంగారెడ్డి :సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్ మండలంలో గ్రామీణ అభివృద్ధికి మరో అడుగు పడింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ ఆర్ ఈ జి ఎస్ )నిధుల ద్వారా రూ.68 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతసాగర్, సైదాపూర్, మారేపల్లి, కొండాపూర్ గ్రామాలకు రూ.8 లక్షల చొప్పున, శివన్నగూడెం, హరిదాస్‌పూర్, తమ్మలిభాయి తాండా, మునిదేవునిపల్లి గ్రామాలకు రూ.6 లక్షల చొప్పున నిధులు





కేటాయించి సీసీ రోడ్ల పనులు ప్రారంభించారు.శంకుస్థాపన జరిగిన గ్రామాలు,అనంతసాగర్ రూ.8 లక్షలు,సైదాపూర్ రూ.8 లక్షలు,మారేపల్లి రూ.8 లక్షలు,కొండాపూర్ రూ.8 లక్షలు,శివన్నగూడెం రూ.6 లక్షలు,హరిదాస్‌పూర్ రూ.6 లక్షలు, తమ్మలిభాయి తాండా రూ.6 లక్షలు,మునిదేవునిపల్లి రూ.6 లక్షలు, అదేవిధంగా కొండాపూర్ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు మహిళల సమైక్య భవనాలకు కూడా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నీ గ్రామస్తులు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్ల పనులను నాణ్యతతో ఈ నెల 25వ తేదీ లోపు పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలి గానీ, ఎన్నికల తరువాత రాజకీయ కక్ష సాధింపులు సరికాదన్నారు. గ్రామాల్లో ప్రజలు కోరుకునేది అభివృద్ధి మాత్రమేనని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలైన పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు, రహదారులు వంటి అంశాలపై ఎలాంటి వివక్ష లేకుండా పనిచేయాలని అన్నారు.అనంతరం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్, రెండు సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతులకు రూ.15 వేల రైతుబంధు ఇస్తామని చెప్పి అమలు చేయలేదని, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500, విద్యార్థులకు స్కూటీలు వంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయలేదని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం కొన సాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మల్లగౌడ్, మాణిక్ ప్రభూ, పాండురంగం, శ్రీధర్ రెడ్డి, అనంతసాగర్ గ్రామ సర్పంచ్ నర్సింలు, మాజీ సర్పంచ్ ఇంద్రారెడ్డి, సైదాపూర్ సర్పంచ్ రాధికా రామగౌడ్, మారేపల్లి సర్పంచ్ సంగీత అనిల్, శివన్నగూడెం సర్పంచ్ వినోద్ కుమార్, హరిదాస్‌పూర్ సర్పంచ్ నేనావత్ రాంచందర్, మునిదేవునిపల్లి సర్పంచ్ డప్పు కృష్ణ, ఉప సర్పంచ్ వరలక్ష్మి కృష్ణ రెడ్డి, కొండాపూర్ సర్పంచ్ స్రవంతి అమరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ రుక్మొద్దీన్ తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్గొండ మార్కెట్ ఛైర్మన్ పదవీకాలం 6 నెలలు పొడగింపు.

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ.

మంత్రి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 14. (లోకల్ గైడ్).నల్లగొండ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడగించారు.ఈ మేరకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిగా నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తిప్పర్తి మండలానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన అనుచరుడు జూకూరి రమేష్ కు అవకాశం దక్కింది.2024 మార్చి 12న నల్లగొండ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం బాధ్యతలు చేపట్టగా రెండు సంవత్సరాల పదవి కాలం ఈనెల 12న ముగిసింది.పాలకవర్గం పదవి కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించడం పట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ పాలకవర్గం తరపున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి సహకారంతో రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తానని తెలిపారు.మార్కెట్ నిధులతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో రైతులకు లబ్ధి చేకూర్చే కార్యక్రమాలను చేపడతారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సహకరించిన తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుఫ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ ల కు కృతజ్ఞతలు తెలిపారు

## షాద్ నగర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీ 10వ వార్డు పరిధిలోని జానమ్మ చెరువు అభివృద్ధి పనులకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. అమృత్ స్కీమ్ లో భాగంగా 1 కోటి రూపాయలతో జానమ్మ చెరువు కట్ట మరమ్మత్తులు, వాకింగ్ ట్రాక్ తదితర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా మున్సిపాలిటీలోని ప్రతి వార్డుకు అవసరమైన నిధులను కేటాయించి ప్రజలకు మౌలిక వసతులు కల్పించి, అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలి. డివైఎఫ్ఐ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 14. (లోకల్ గైడ్) భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం స్థానిక డి వై ఎఫ్ ఐ కార్యాలయం లో జిల్లా ఉపధ్యక్షులు గుండాల నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ రానున్న శాసన సభ బడ్జెట్ సమావేశం లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించి యువత స్వయం ఉపాధికి ప్రోత్సహించాలి. రాష్ట్రంలో రోజురోజుకు ఉద్యోగాలు లేక నిరుద్యోగం పెరిగిపోతుంది. నిరుద్యోగ నిర్మూలించడానికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలి. రాజీవ్ యువ వికాస్ పథకం వెంటనే అమలు చేసి అర్హులైన నిరుద్యోగులకు రుణాలు ఇవ్వాలి. రానున్న బడ్జెట్ సమావేశంలో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలనారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, నాయకులు పోకల శశిధర్, ఖమ్మంపాటి ఆంజనేయులు, రాము, కార్తీక్, యాదగిరి,శివ,రఘు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ పిపాసను వీడాలి - ప్రపంచ శాంతిని కాపాడాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్

ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్




( లోకల్ గైడ్ షాద్ నగర్)యుద్ధం మరియు అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అఖిల భారత విద్యార్థి సమైక్య ఇచ్చిన పిలుపులో భాగంగా, ఈరోజు జిల్లెడు చౌదరి గూడెం మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల మధ్య అశాంతిని రేపుతూ, తన ఆర్థిక లాభాల కోసం అమెరికా చేస్తున్న సామ్రాజ్యవాద రాజకీయం వల్ల అమాయక ప్రజలు, విద్యార్థి లోకం బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాల వల్ల విద్యా, వైద్య రంగాలకు అందాల్సిన నిధులు ఆయుధాల పాలు అవుతున్నాయని, ఇది మానవ వికాసానికే గొడ్డలి పెట్టు అని విమర్శించారు. టారిఫ్‌ల పేరుతో పేద దేశాలపై రుద్దుతున్న ఆర్థిక వలసవాదాన్ని విద్యార్థి లోకం ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలు తక్షణమే యుద్ధ మార్గాన్ని వీడి శాంతియుత చర్చలు జరపాలి.ఆయుధాల తయారీకి వెచ్చించే బడ్జెట్‌ను విద్య మరియు ప్రజా సంక్షేమానికి మళ్లించాలి.అమెరికా ఏకపక్ష ఆర్థిక ఆంక్షలు మరియు సామ్రాజ్యవాద పోకడలు నశించాలి.అంబేద్కర్ ఆశయమైన అంతర్జాతీయ సౌభ్రాతృత్వాన్ని కాపాడాలని, యుద్ధ రహిత ప్రపంచం కోసం ప్రతి ఒక్కరూ గళమెత్తాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి విద్యార్థులు నాయకులు, సామాజిక నాయకులు,బాబా శివ జాకెర్ పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## వి బి జి రామ్ బిల్లు ను రద్దు చేయాలని.. పనిచోట కార్మికుల నిరసన.

ఉపాధి హామీ రక్షించుకోవడం కోసం కార్మికుల ఉద్యమించాలి.

నారీ ఐలయ్య పాలడుగుప్రభావతి పిలుపు .




నల్లగొండ జిల్లా ప్రతినిధి .మార్చి 14. (లోకల్ గైడ్). కేంద్ర బిజెపి సర్కార్ తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టం వ్యవసాయ కూలీలకు తీవ్ర నష్టం చేసేదిగా ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య ఐదవ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు. శనివారం నల్లగొండ మండలంలోని పెద్ద సూరారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పనిచోట విబిజీ రాంజీ బిల్లును రద్దు చేయాలని నిరసన తెలిపిన కార్మికులు ఈ సందర్భంగా ఉపాధి కార్మికులను ఉద్దేశించి ఐలయ్య ప్రభావతి మాట్లాడుతూ.ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ కూలీలు పని అడిగే హక్కుని కోల్పోతున్నారు. ఈ చట్టం వలన ఇప్పటికే వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు .ప్రతిరోజు ఉపాధి హామీ కూలీల కండ్ల ఫోటోలు తీయడం ,నాలుగు గంటల తర్వాత గ్రూప్ ఫోటో తీయడం కండ్ల ఫోటోలు తీసే సందర్భంలో అవి సరిగా నమోదు కాకపోవడం దానివల్ల కొందరు పని చేయలేక ఇంటికి తిరిగిపోతున్నారు .ఈ ఫోటోలు తీసేటటువంటి దానిని వెంటనే ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం అయిద్వా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నవి .ఉపాధి హామీ కార్మికుల పనిని తొలగించడం కోసమే విబిజి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి బిజెపి సర్కార్ పేదల నోట్లో మట్టి కొడుతుందని అలాగే ఉపాధిని దెబ్బతిస్తుంది . విమర్శించారు.గతంలో చట్టం వచ్చిన నాటి నుండి నేటి వరకుకేంద్ర ప్రభుత్వం 90% ,రాష్ట్రప్రభుత్వం 10 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టంలో చెల్లించవలసి ఉండగా బీజేపీ సర్కార్ తీసుకువచ్చిన విబి జి రాంజీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% చెల్లించాలని కొత్త నిబంధన పెట్టి ఉపాధి పని లేకుండా చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది .రాష్ట్ర ప్రభుత్వాలు 40% నిధులు చెల్లించడానికి ముందుకు రాకపోతే వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు దొరకవు.వ్యవసాయ కూలీలు సంఘటితమై ఉపాధి హామీ పనులను కాపాడుకోవాలని విబిజి రాంజీ చట్టం రద్దు అయ్యేంతవరకు పోరాటం చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ ఐద్వాజిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ ఉపాధి కూలీల గ్రామ అధ్యక్షురాలు ఆల్దాసు జానకమ్మ ఉపాధ్యక్షులు . చింత మమత. ప్రధాన కార్యదర్శి సూరెడ్డి సునీత సహకార దర్శులు కొండల్ రెడ్డి. కల్పన నాయకులు ఎర్ర రజిత. అన్నపూర్ణ. చింతా మమత. వాకిటి సుజాత. గుండు యాదమ్మ. కోట్ల వెంకటరెడ్డి. ఎర్ర మాద కొండల్ రెడ్డి. ఉండే శైలజ. ముసుకు కవిత. జక్కల పద్మమ్మ. చింత ఎల్లమ్మ. పందిరి సుశీల తదితరులు పాల్గొన్నారు

లోకల్ గైడ్ తెలంగాణ

సంపాదకీయం

# మిగిలిన ప్రశ్నలు ముగిసిన యుద్ధం,

'మన తోబుట్టువుల, కుమార్తెల సిందూరాన్ని తుడిచివేసిన పర్యవసానమేమిటో నేడు ప్రతి ఉగ్రవాదికి, ప్రతి ఉగ్రవాద సంస్థకు తెలిసివచ్చింది. ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక పేరు కాదు, కోట్లాది భారతీయుల మనోభావాలకు ప్రతిబింబం'... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం రాత్రి జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలోని మాటలవి. భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఆపరేషన్ సిందూర్‌లో ఒక విరామం మాత్రమేనని దేశ ప్రజలు విశ్వసించేలా చేసేందుకు ఆయన ప్రయత్నించారు. మోదీ స్వాభావిక వాక్చాతుర్యం, శ్రోతలను సమ్మోగ్ధం చేసే మాటకారితనం ఆ ప్రసంగంలో బాగా కనిపించాయి.

ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న పాకిస్థాన్‌కు భారీ నష్టాన్ని కలిగించడంలో ఆపరేషన్ సిందూర్ సఫలమయిందని మోదీ అన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ ప్రాతిపదికన కొత్త లక్ష్మణ రేఖలు నిర్దేశిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వంతో చర్చలు ఉగ్రవాదం, ఆక్రమిత కశ్మీర్‌పైన మాత్రమే జరుగుతాయని ప్రధానమంత్రి ప్రకటించారు. ఇస్లామాబాద్ పాలకులు అణ్వస్త్రాల బూచిని చూపుతూ పాల్పడుతున్న బ్లాక్ మెయిల్‌కు భారత్ బెదరదు, జడవదు అని, మళ్లీ రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తే కఠినంగా ప్రతిస్పందించేందుకు భారత సైన్యం సదా యుద్ధ సన్నద్ధమై ఉందని నరేంద్రమోదీ హెచ్చరించారు. ఒకపక్క, ఇక్కడ, ఇలా, భారత రాజకీయాల శక్తిమంతుడు తాను పాకిస్థాన్‌ను కాళ్ళబేరానికి రప్పించాకనే కాల్పుల విరమణ జరిగిందంటూ టీవీలో ప్రసంగిస్తుండగానే అక్కడ వేలమైళ్ళ దూరంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ కథనానికి వరుస తూట్లుపొడిచాడు. తాను, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో తీవ్ర ప్రయత్నాలు చేసి దక్షిణ ఆసియాలోని రెండు అణ్వస్త్ర రాజ్యాలను కాల్పుల విరమణకు ఒప్పించామని ట్రంప్ పేర్కొన్నారు.

ప్రపంచ మీడియా పతాక శీర్షికల్లో ఉండేందుకు మోదీ కంటే ఎక్కువగా ట్రంప్ ఆరాటపడడం గత కొద్ది రోజుల్లో ఇది మూడోసారి. కాల్పుల విరమణకు అంగీకరించినట్టు భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాలు ప్రకటించకముందే ట్రంప్ ఆ విషయాన్ని తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో వెల్లడించారు. మరి కొద్ది గంటల్లోనే, భారత్, పాకిస్థాన్‌లకు నచ్చచెప్పేందుకు అమెరికా ప్రభుత్వం రాత్రికి రాత్రి చేసిన ప్రయత్నాల గురించి సవివరంగా ట్వీట్ చేశారు. కశ్మీర్ వివాదాన్ని పరిష్కరించేందుకు తాను మధ్యవర్తిత్వం నెరపుతానని కూడా ఆయన ప్రతిపాదించారు. మే 12న వైట్ హౌజ్‌లో మీడియా రోజువారీ గోష్ఠిలో ట్రంప్ ఆశువుగా చేసిన వ్యాఖ్యలు ఇంటా బయటా అసాధారణ వ్యక్తిలా వ్యవహరించే ప్రధాని మోదీని చిన్నబుచ్చేవిగా ఉన్నాయి. భారత్, పాకిస్థాన్‌లతో వాణిజ్య సంబంధాలను పూర్తిగా నిలిపివేస్తామని ఉభయ దేశాల ప్రధానమంత్రులకు గద్దించి చెప్పడం ద్వారా ఈ ఘర్షణ నుంచి విరమించుకునేలా చేశామని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇలా ట్రంప్ తనను వెంటాడడం కొనసాగుతుండడంతో సర్వత్రా తనకు ప్రచారాన్ని, ప్రాధాన్యాన్ని పొందడంలో అనితరసాధ్యుడైన మోదీ, ఇప్పుడు ఆ విషయంలో ఇబ్బందుల్లో పడ్డారు! భారత్ పాకిస్థాన్‌ల మధ్య సైనిక ఘర్షణలు తమ ప్రయత్నాల వల్లనే నిలిచిపోయానని అమెరికా ఘనంగా చెప్పుకున్న అంశాన్ని, కశ్మీర్ వివాదాన్ని పరిష్కరించేందుకు తాను మధ్యవర్తిత్వం నెరపుతానన్న ట్రంప్ ప్రతిపాదనను ప్రధాని మోదీ తన ప్రసంగంలో మాట మాత్రంగానైనా స్పృశించకుండా యథావిధిగా తన ఉద్వేగపూరితమైన ప్రసంగంలో ప్రజలను ముంచెత్తారు. పాకిస్థాన్ నాయకులు తమ ప్రసంగాల్లో అమెరికా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలుపగా, అమెరికా ఉనికిని భారత్ కనీసమాత్రంగానైనా అంగీకరించలేదు. భారతీయ ఆడపడుచుల నుదుటి 'సిందూరం'ను ఉగ్రవాదులు తుడిచేశారని మోదీ తన ప్రసంగంలో పదే పదే ప్రస్తావించడం ద్వారా ప్రజల్లో భావోద్వేగాలను పురిగొల్పారు.

అమెరికా వ్యాఖ్యలు, వాటిపై నరేంద్ర మోదీ మౌనం వహించడం ప్రతిపక్షాలకు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించేందుకు వీలు కల్పించింది.

ప్రధానమంత్రిని 'విశ్వగురు'గా ఆరాధిస్తున్న భారతీయ జనతా పార్టీ శ్రేణులను ఈ పరిణామం కలవరపరుస్తోంది. మోదీ తన విదేశీ పర్యటనలలోను లేదా భారత్ పర్యటనకు వచ్చిన అంతర్జాతీయ నాయకులను ప్రేమపూర్వకంగా ఆలింగనం చేసుకోవడం లేదా అభినందనపూర్వకంగా వారి వెన్నుచరచడం పరిపాటి. అలాంటిది ఇప్పుడు ట్రంప్ ఆయన్ను, పాకిస్థాన్ ప్రధానమంత్రిని సమరీతిలో గౌరవించడం, ఇరువురినీ ఒకే నాణేనికి బొమ్మా బొరుసులాగా పేర్కొనడం ద్వారా మోదీని తీవ్ర ఇబ్బందికి లోను చేశారు. ట్రంప్ తీరుతో మోదీ ప్రతిష్ఠ దెబ్బతిన్నది. విధేయ మీడియా, సామాజిక మాధ్యమాల శ్రేణులు ఎంతగా ప్రయత్నించినప్పటికీ జరిగిన నష్టాన్ని భర్తీచేయడం అసాధ్యంగా ఉన్నది.

ఆకస్మికంగా, అనూహ్యంగా అమలు జరిగిన కాల్పుల విరమణను యుద్ధోన్మాదులు హర్షించలేకపోయారు. యుద్ధం చుట్టూ బీజేపీ నిర్మిస్తూవచ్చిన దేశభక్తియుత, ఉద్వేగపూరిత వాతావరణాన్ని ఒక్కసారిగా ఛిద్రంచేసిన నిర్ణయమది. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే అవకాశం వృథమయిందని వారి బాధ. ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా తీవ్రమయ్యేందుకు వారు ఎంతగా ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదు. పహల్గాం ఊచకోతలకు ప్రతీకారంగా భారత్, పాకిస్థాన్‌ల మధ్య రగుల్కొనే సైనిక ఘర్షణల గురించి ఈ యుద్ధోన్మాదులు అసాధారణ ఊహలు చేశారు. భారత సైనిక దళాలు పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకుంటాయని, బంగ్లాదేశ్‌ను విముక్తం చేసినట్లుగానే బలూచిస్థాన్‌ను పాకిస్థాన్ శృంఖలాల నుంచి విడిపిస్తాయని వారు ఆశించారు. కానీ, ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌కు భారీ నష్టాలు వాటిల్లాయని నిరూపించే గట్టి సాక్ష్యాధారాలు ఏవీ ప్రజల దృష్టికి రాలేదు. పైగా పాకిస్థాన్‌ను చావుదెబ్బకొట్టే అవకాశం వచ్చినా కూడా, అంతలోగానే అమెరికా ఒత్తిడికి మోదీ ప్రభుత్వం లొంగిపోయి కాల్పుల విరమణకు అంగీకరించిందనే అభిప్రాయం ప్రజలకు కలిగింది. ప్రధానమంత్రి వ్యవహరించిన తీరుపట్ల అసంతృప్తితో సామాజిక మాధ్యమాలలో ట్వీట్లు వెల్లువెత్తాయి. కాల్పుల విరమణను ప్రకటించిన విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి, ఆయన కుటుంబ సభ్యులకు వ్యతిరేకంగా కూడా పోకిరీ వ్యాఖ్యలు వెల్లువెత్తాయి. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పవిత్ర యుద్ధాన్ని ప్రారంభించాలని సంఖ్యానేకులు డిమాండ్ చేశారు. ఈ ధోరణులకు వ్యతిరేకంగా మే 13 రాత్రి మోదీ చాలా కఠినంగా మాట్లాడినప్పటికీ, ఆయన మాటలు వారి ఆవేశాన్ని తగ్గించలేకపోవచ్చు.

కశ్మీర్‌పై పాకిస్థాన్‌తో ఘర్షించడంలో ముందుకు సాగడంపై తమ మద్దతుదారుల ఆకాంక్షలు, అంచనాలను సహేతుకంగా ఉండేలా చేయడంలో ప్రధానమంత్రి, పాలక బీజేపీ చాలా కృషి చేయవలసిన అవసరమున్నది. తీవ్ర జాతీయవాద ఉన్మాదం లేదా దేశీయ రాజకీయాలలో తన ప్రభావ ప్రాబల్యాలు నిర్దేశించే విధానాలను అనుసరించడం వల్ల ఎదురయ్యే ప్రమాదాల గురించి ప్రధాని మోదీకి కచ్చితంగా తెలుసు. పాకిస్థాన్ సమీప భవిష్యత్తులో ఉగ్రవాద, సైనిక దుస్సాహసాలకు పాల్పడే అవకాశం లేదు కనుక భారత్‌కు తక్షణ సవాళ్లు దౌత్య రంగంలోనే ఎదురవుతాయి. అణుయుద్ధం కొద్దిలో తప్పిపోయిందని చెప్పడం ద్వారా కశ్మీర్ వివాదాన్ని అంతర్జాతీయ సమస్యగా చేసేందుకు ఇస్లామాబాద్ ప్రయత్నించి, సఫలమయ్యే అవకాశమున్నది. మే 7 అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు స్పష్టం చేస్తున్న ప్రధానాంశం ఒకటి ఉన్నది. అది: అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ ఉన్నందున పాత వ్యూహాత్మక నిశ్చితాలు ఏవీ ఇక చెల్లుబాటు కావు. అంతర్జాతీయ వ్యవహారాలలో తనను తాను ఒక స్వతంత్ర శక్తిగా పరిగణించుకుంటున్న ఇండియా తాత్కాలికంగా ప్రతికూలతలను ఎదుర్కోవలసి రావడం తప్పనిసరి. కశ్మీర్ వివాదంలో అంతర్జాతీయ మధ్యవర్తిత్వాన్ని పాకిస్థాన్ మొదటి నుంచీ అంగీకరిస్తున్న దృష్ట్యా భారత్ సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కోవలిసి ఉంటుంది. ఈ వాస్తవాల దృష్ట్యా భారత్ దౌత్య వ్యూహాలు పటిష్ఠంగా ఉండాలి. అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రధానమంత్రి స్వయంగా చొరవ తీసుకోవాలి.

# ఖమేనీ అంతానికి... ఎందుకంత పంతం?

## సుప్రీం నేతతో అమెరికాది దశాబ్దాల వైరం



ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీతో అమెరికా వైరం దశాబ్దాల నాటిది. దీని మూలాలు ఇరాన్‌లో అపార చమురు నిక్షేపాల్లో దాగున్నాయి. 1950వ దశకంలో ఇరాన్ ప్రధాని మొహమ్మద్ మొసాదేగ్‌ను బ్రిటన్, అమెరికాలు 'ఆపరేషన్ బూట్' పేరుతో జరిగిన సైనిక తిరుగుబాటుతో గద్దె దించాయి. అంతకుముందు వరకు దశాబ్దాలు పరిపాలించిన రాజు మొహమ్మద్ రెజా పహ్లావీని మళ్లీ గద్దెనెక్కించాయి. కానీ అనూహ్యంగా కొంతకాలానికే రుహొల్లా ముసావీ ఖొమేనీ సారథ్యంలో ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం తలెత్తింది. అనంతరం ఆయన మరణంతో అధికార పగ్గాలు ఖమేనీ చేతికొచ్చాయి. నాటినుంచీ అమెరికాకు ఆయన కొరకరాని కొయ్యగా తయారయ్యారు. పశ్చిమాసియాపై పెత్తనం చేయడానికి అమెరికా చేసే ప్రతి ప్రయత్నాన్నీ ఖమేనీ తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. పశ్చిమాసియాను అమెరికాకు వ్యతిరేక శక్తిగా మార్చేందుకు అవిశ్రాంతంగా కృషిచేశారు. అమెరికా కుయుక్తులను తన రాజకీయ చాణిక్యంతో తుత్తునియలు చేశారు. ఇరాన్‌కు తోడుగా పాలస్తీనా భూభాగంలో హమాస్‌ను, యెమెన్‌లో హూతీలను, లెబనాన్‌లో హెజ్'ల్లా ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ తన ఆధిపత్యాన్ని బలపర్చుకున్నారు. దాంతో ఖమేనీ ఆధిపత్యానికి గండికొట్టేందుకు అమెరికా శతథా ప్రయతి?నంచింది. ఇరాన్‌లో నిఘాను పెంచి సైబర్ దాడులు చేయించి, సున్నీలను రెచ్చగొట్టి తిరుగుబాటు లేవదీసి... ఇలా పలు రకాలుగా ప్రయతి?నంచి విఫలమైంది. ఖమేనీ పాలనకు చరమగీతం పాడేందుకు అమెరికా ఎన్నోసార్లు కోవర్ట్ ఆపరేషన్లు కూడా చేసింది. వాటికి సంబంధించిన ఆధారాలు లభించిన ప్రతిసారీ తనకేం సంబంధం లేదని బుకాయించింది. ఇస్లామిక్ విప్లవం వేళ 1979లో టెహ్రాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై విప్లవకారులు దాడిచేసి పలువురు దౌత్యవేత్తలు, సిబ్బందిని బంధించారు. వాళ్లను విడిపించేందుకు అమెరికా విశ్వప్రయత్నంచేసింది. ఆ విప్లవం తర్వాత ఇరాన్‌లో ఏర్పడిన మత రాజ్యాన్ని అస్థిరపరిచేందుకు అమెరికా స్థానిక తిరుగుబాటుదారులకు సాయపడింది. ముజాహిదీన్--ఇ--ఖల్ఫ్ (ఎంఈకే)కు ఆర్థికసాయం చేసింది. సున్నీ ఉగ్రవాద సంస్థ జూన్‌దుల్లాకు అండదండలు అందించింది. ఇరాన్ ప్రభుత్వ నేతలు, కార్యాలయాలపై దాడులకు ఉసిగొల్పింది. మతపాలకుల పరువు పోగొట్టేందుకు పుకార్లను షికార్లు చేయించేది. అబద్ధాలను విస్తృతంగా ప్రచారం చేయించేది. ఇరాన్‌లో సైబర్, నిఘా ఆపరేషన్లనూ విస్తృతపరిచింది. అణు పరిశోధనలు కొనసాగకుండా తరచూ ఆటంకపరిచేది. ఈ విషయంలో అమెరికాకు ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొసాద్ సైతం తనవంతు సాయం చేసింది.

# ఆవిష్కరణల కాంతిలో విశ్వమానవ ప్రగతి




తూర్పున ఉదయించే కాంతి రేఖలు మనకు ప్రతీ రోజూ నవశకానికి స్వాగతం పలుకుతుంది. తూర్పు దిక్కున అరుణారుణ కాంతులు మెల్లగా వ్యాపిస్తుంటే, అది కేవలం ప్రకృతి రమణీయమైన దృశ్యం మాత్రమే కాదుబీ మానవజాతి అనంతమైన ప్రగతి పథానికి అది శుభసూచకం. కాంతి కేవలం ఒక భౌతిక దృగ్విషయం మాత్రమే కాదు. ఇది నూతన ఆలోచనలకు, ఊహలకు, సృజనాత్మక ఆవిష్కరణలకు ఊపిరినిచ్చే ఒక అక్షయ శక్తి. కాంతి, ఈ విశ్వంలోని ప్రాథమిక శక్తి, కేవలం మన కంటికి గోచరించే ప్రకాశం కాదు. ఇది శాస్త్ర, సాంకేతిక, వైద్య, వ్యవసాయ, సమాచార, పర్యావరణ రంగాలలో ఊహించని విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతోంది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో, పేదరికం, అసమానత్వం, ఆహార కొరత, వాతావరణ మార్పు వంటి పెను సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కాంతి ఆధారిత సాంకేతికతలు ఒక దిక్సూచిలా, ఒక ఆశాకిరణంలా పని చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం మే 16న జరుపుకునే అంతర్జాతీయ కాంతి దినోత్సవం మన జీవితాల్లో కాంతి ప్రాముఖ్యతను మరింత లోతుగా గుర్తుచేస్తుంది. 2025వ సంవత్సరం థీమ్ అయిన 'కాంతి, ఆవిష్కరణ, సమాజం' అనేది ఈ ప్రాముఖ్యతను మరింతగా విశదీకరిస్తుంది. కాంతి బహుముఖ ప్రజ్ఞను మన ముందుంచుతుంది. ఈ థీమ్ శాస్త్రీయ పరిశోధనల పురోగతి, సాంకేతిక ఆవిష్కరణల విశిష్టత, సమాజ సమగ్ర శ్రేయస్సును పెంపొందించడంలో కాంతి ఆధారిత సాంకేతికతల అనితరసాధ్యమైన పాత్రను నొక్కి చెబుతుంది. విభిన్న నేపథ్యాలు కలిగిన ప్రజలను %-% శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, కళాకారులు, విద్యావేత్తలు, విధాన నిర్ణేతలను కాంతి శాస్త్రం, సాంకేతికత యునెస్కో లక్ష్యాలైన శాంతి, సమానత్వం, విద్యను ఎలా సాధించగలదో తెలిపే విభిన్న కార్యక్రమాలలో క్రియాశీలకంగా పాల్గొనమని స్ఫూర్తినిస్తుంది, ప్రోత్సహిస్తుంది. కేవలం ఒక శతాబ్దం క్రితం ఊహించలేని లేజర్ల ఆవిష్కరణ నుండి నేటి అత్యాధునిక క్వాంటమ్ టెక్నాలజీల వరకు, కాంతి శాస్త్రం మానవ మేధస్సు అద్భుతమైన విజయాలకు, పురోగతికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ క్వాంటమ్ సైన్స్, టెక్నాలజీ సంవత్సరంతో కూడా అనుసంధానించబడి ఉండటం, ఈ అంశం సమకాలీన ప్రాముఖ్యతను మరింతగా చాటుతోంది. నేడు మానవ సమాజం అనేక సంక్లిష్టమైన, అంతర్లీన సవాళ్లను ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పుల తీవ్రపరిణామాలు, ఆరోగ్య సంరక్షణలో అంతరాలు అసమానతలు, ప్రపంచవ్యాప్తంగా అందరికీ సమానమైన నాణ్యమైన విద్యను అందించడంలో ఉన్న అవరోధాలు కొన్ని ముఖ్యమైనవి. ఈ క్లిష్టమైన సవాళ్లను సమర్థవంతంగా స్థిరంగా అధిగమించడానికి కాంతి ఆధారిత ఆవిష్కరణలు ఒక శక్తివంతమైన సాధనంగా, ఒక ఆశాజనకమైన మార్గంగా ఆవిర్భవిస్తున్నాయి. శక్తిని మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేయడానికి వినియోగించడానికి నూతన, పర్యావరణ అనుకూల లైటింగ్ టెక్నాలజీలు నిరంతరం అభివృద్ధి చేయబడుతున్నాయి. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం వంటి ప్రాథమిక రంగాలలో కాంతి ఆధారిత సాంకేతికతల అనువర్తనాలు అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయి. వ్యవసాయ రంగంలో 'అగ్రి-ఫోటోనిక్స్' ద్వారా పంటల దిగుబడిని గణనీయంగా పెంచడం, నీటి వినియోగాన్ని హేతుబద్ధీకరించడం, హానికరమైన తెగుళ్ళను పర్యావరణ అనుకూల పద్ధతుల్లో నియంత్రించడం సాధ్యమవుతోంది. వైద్య రంగంలో, మరింత కచ్చితమైన రోగ నిర్ధారణ, చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తున్నాయి. అత్యాధునిక ఇమేజింగ్ టెక్నిక్‌లు కచ్చితమైన లేజర్ ఆధారిత చికిత్సా విధానాలు వ్యాధులను మరింత ముందుగా మరింత కచ్చితంగా గుర్తించడానికి సమర్థవంతంగా నయం చేయడానికి సహాయపడుతున్నాయి. ఇది రోగుల వేగవంతమైన పునరుద్ధరణకు దోహదం చేస్తోంది. సమాచార సాంకేతిక పరిజ్ఞానంలో, కాంతి వేగంతో అపారమైన సమాచారాన్ని క్షణాల్లో చేరవేసే ఆప్టికల్ ఫైబర్‌లు ప్రపంచాన్ని ఒక గ్లోబల్ విలేజ్‌గా అనుసంధానిస్తున్నాయి. విద్యారంగంలో కాంతి ఆధారిత సాంకేతికతలు బోధనా పద్ధతులను మరింత ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా తద్వారా మరింత సమర్థవంతంగా మారుస్తున్నాయి. విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తున్నాయి. ఈ స్ఫూర్తిదాయకమైన అంతర్జాతీయ కాంతి దినోత్సవం సందర్భంగా, కాంతి అపారమైన శక్తిని దాని ఆధారిత సాంకేతికతల విశిష్టమైన ప్రాముఖ్యతను మనమందరం గుర్తెరుగుదాం. ముఖ్యమైన ఆవిష్కరణలు కేవలం ఉన్నత స్థాయి శాస్త్రీయ ప్రయోగశాలలకు లేదా ప్రత్యేక పరిశోధనా సంస్థలకు మాత్రమే పరిమితం కాకూడదు. వాటి విస్తృత ప్రయోజనాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ప్రతి వర్గానికి అందుబాటులోకి రావాలి. విద్య, ఆరోగ్య సంరక్షణ స్థిరమైన అభివృద్ధి వంటి కీలక రంగాలలో కాంతి ఆధారిత ఆవిష్కరణలను విస్తృతంగా ఉపయోగించడం ద్వారా, మనం మరింత సమతా పూర్వకమైన, అభివృద్ధి చెందిన మానవీయ విలువలు కలిగిన సమాజాన్ని నిర్మించగలము. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, కళాకారులు, విద్యావేత్తలు విధాన రూపకర్తలు ఒక ఉమ్మడి లక్ష్యంతో కలిసి పనిచేసి, కాంతిని మరింత సమర్థవంతంగా, సృజనాత్మకంగా ఉపయోగించుకునే మార్గాలను అన్వేషిద్దాం. తద్వారా, మనం ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించగలము. కాంతిని ఆవిష్కరణలకు మార్గదర్శకంగా, సమాజానికి వెలుగు దివ్వెగా నిలుపుదాం. ఈ కాంతి ప్రయాణంలో ప్రతి ఒక్కరి ఆలోచనలు, ప్రయత్నాలు భాగస్వామ్యం అమూల్యమైనవి. కలిసి సాగుదాం, కాంతివంతమైన భవిష్యత్తును నిర్మిద్దాం.

# ఏఐ వ్యవస్థలను వాటి పాటికి వాటిని వదిలేస్తే ఏం జరుగుతుంది?

సొంతంగా సమాజాలు ఏర్పాటు చేసుకోగలవని తేలిన ఏఐ వ్యవస్థలు

పరస్పర చర్చలతో ప్రత్యేక భాషా నియమాలు, సంప్రదాయాల రూపకల్పన

మానవ సమూహాల మాదిరిగానే ఏఐలలోనూ సమష్టి ప్రవర్తన




లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ పరస్పర చర్యలపై శాస్త్రవేత్తల పరిశోధన ఏఐ భద్రత, మానవ విలువలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఈ ఫలితాలు కీలకం లామా, క్లాడ్ వంటి వివిధ ఏఐ మోడళ్లలోనూ ఇదే ప్రవర్తన నమోదు కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో, మరో ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. మనుషుల్లాగే ఏఐ వ్యవస్థలు కూడా తమకంటూ ప్రత్యేక సమాజాలను, భాషా నియమాలను, సంప్రదాయాలను ఏర్పాటు చేసుకోగలవని ఓ తాజా అధ్యయనం తేల్చింది. వాటిని వాటి మానాన వదిలేస్తే, అవి పరస్పరం సంప్రదింపులు జరుపుకుంటూ సొంత వ్యవస్థలను నిర్మించుకుంటాయని ఈ పరిశోధన స్పష్టం చేసింది. లండన్‌లోని సిటీ సెయింట్ జార్జ్స్ విశ్వవిద్యాలయం, కోపెన్‌హాగన్‌లోని ఐటీ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు సంయుక్తంగా ఈ పరిశోధన నిర్వహించారు. ఏఐ సాధనాలకు వెన్నెముకగా నిలుస్తున్న లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ ఒకదానితో ఒకటి ఎలా సంకర్షణ చెందుతాయో అర్థం చేసుకోవడమే ఈ అధ్యయనం ముఖ్య ఉద్దేశం. ఈ పరిశోధన వివరాలు 'సైన్స్ అడ్వాన్సెస్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. పరిశోధకులు ఈ ప్రయోగం కోసం ఒక 'నేమింగ్ గేమ్' (పేర్లు పెట్టే ఆట)ను ఉపయోగించారు. ఇందులో ఏఐ ఏజెంట్లు కొన్ని పేర్ల సముదాయం నుంచి పేర్లను ఎంచుకోవాల్సి ఉంటుంది. ఒకే పేరును ఎంచుకున్నందుకు వాటికి ప్రోత్సాహకాలు లభిస్తాయి. కాలక్రమేణా, ఎలాంటి స్పష్టమైన మార్గదర్శకత్వం లేకుండానే ఏఐ ఏజెంట్లు ఉమ్మడి సంప్రదాయాలను, పక్షపాతాలను అభివృద్ధి చేసుకున్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. మానవులు కూడా ఒకే రకమైన నిబంధనలకు కట్టుబడి ఉండే అలవాటును ఏఐ ఏజెంట్లు అనుకరించాయని పరిశోధకులు తెలిపారు. అంతేకాకుండా, ఓ చిన్న ఏఐ ఏజెంట్ల సమూహం, పెద్ద సమూహాన్ని ఒక నిర్దిష్ట సంప్రదాయం వైపు నడిపించడం కూడా సాధ్యమైందని, ఇలాంటి లక్షణం తరచుగా మానవ సమూహాల్లో కనిపిస్తుందని వారు పేర్కొన్నారు. "మా ఫలితాలు ఏఐ వ్యవస్థలు ఎలాంటి బాహ్య ప్రోగ్రామింగ్ లేకుండా స్వయంప్రతిపత్తితో సామాజిక సంప్రదాయాలను అభివృద్ధి చేసుకోగలవని చూపిస్తున్నాయి. మానవ విలువలు, సామాజిక లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ వ్యవస్థలను రూపొందించడంలో ఈ ఫలితాలు ముఖ్యమైనవి" అని అధ్యయనం నొక్కి చెప్పింది. లామా-2-70బి-చాట్, లామా-3-70బి-ఇన్‌స్ట్రక్ట్, లామా-3.1-70బి-ఇన్‌స్ట్రక్ట్, క్లాడ్-3.5-సోనెట్ వంటి నాలుగు వేర్వేరు రకాల ఎల్ఎల్ఎంలను ఉపయోగించినప్పుడు కూడా ఫలితాలు స్థిరంగా ఉన్నాయని పరిశోధకులు తెలిపారు.

## నైతికపరమైన అంశాలు, భవిష్యత్తు

సమాజం నుంచి పొందిన పక్షపాతాలను వ్యాప్తి చేసే ఎల్ఎల్ఎం ఏఐల వల్ల తలెత్తే కొన్ని నైతిక ప్రమాదాలను ఎదుర్కోవడానికి తమ పరిశోధన ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ అధ్యయనం సీనియర్ రచయిత ఆండ్రియా బారోన్‌చెల్లి మాట్లాడుతూ, "ఈ అధ్యయనం ఏఐ భద్రతా పరిశోధనలకు కొత్త మార్గాలను తెరుస్తుంది. మనతో సంకర్షణ చెందడం ప్రారంభించిన ఈ కొత్త రకం ఏజెంట్ల ప్రభావం ఎంత లోతుగా ఉంటుందో ఇది చూపుతుంది. ఇవి మన భవిష్యత్తును కూడా ప్రభావితం చేస్తాయి" అని అన్నారు. "మనం ఏఐ కేవలం మాట్లాడటమే కాకుండా, మనలాగే చర్చలు జరిపే, సర్దుకుపోయే, కొన్నిసార్లు ఉమ్మడి ప్రవర్తనలపై విభేదించే ప్రపంచంలోకి ప్రవేశిస్తున్నాం" అని ఆయన జోడించారు.

## మిడ్జిల్‌కు గర్వకారణం మణిచందానకి డాక్టర్ పట్టా






మిడ్జిల్ మార్చి 14(లోకల్ గైడ్ ):మిడ్జిల్ టౌన్‌కు చెందిన మాలే రవి కుమార్ గౌడ్ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. మాలే రవి కుమార్ గౌడ్ కుమార్తె మణిచందాన , అనంత లక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేదిక్ మెడికల్ కళాశాలలో వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి శనివారం డాక్టర్ పట్టా పొందింది.ఆమె ఈ ప్రతిష్టాత్మకమైన డిగ్రీ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు. మణిచందాన కృషి, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించిందని పలువురు ప్రశంసించారు.మిడ్జిల్ పట్టణానికి చెందిన ప్రజలు, ప్రముఖులు కూడా ఆమెకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.మణిచందాన డాక్టర్ పట్టా పొందడం మిడ్జిల్ పట్టణానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



వికారాబాద్ లోకల్ గైడ్ :వికారాబాద్ జిల్లా లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబందించి జఫ్స్ బాయ్స్ వికారాబాద్ స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారుపరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధింపు, బయటి వ్యక్తుల ప్రవేశంపై నిషేధం, సిసి టివి కెమెరాల ద్వారా పర్యవేక్షణ వంటి కఠిన చర్యలను పాటించాలని అదనపు కలెక్టర్ తెలిపారు విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, డెస్కులు, సరైన వెలుతురు ఉండేలా చూడాలని...వేసవి తీవ్రత కారణంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు అదనపు కలెక్టర్ తో పాటు జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి తదితరులు పాల్గొన్నారు.

## కీ.,శే., నీలి అప్పలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన

అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య



చర్ల : లోకల్ గైడ్ :భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పుర ప్రముఖుడు కీ.శే. నీలి అప్పలరాజు ఇటీవల అకాల మరణం పొందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య చర్లలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అప్పలరాజు కుమారులు నీలి ప్రసాద్, లయన్ నీలి ప్రకాష్ ఇతర కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అప్పలరాజు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ, శేశెట్టి సాంభశివరావు, జవ్వాది రవి, చీమకుర్తి భద్రం, సర్పంచ్‌లు పూజారి సామ్రాజ్యం, గుగులోత్ మంగ, కాపుల కృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ ఇర్ప శ్రీనివాస్, మెడిచర్ల కుమార్, నాయుడు, వరప్రసాద్, రాయుడు, గుండేపూడి భాస్కర్ రావు, పెద్ది రెడ్డి, పండు, రవికాంత్, నరేష్, శివ, భద్రాచలం సీనియర్ నాయకులు తమ్మల్ల వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి సంభశివరావు, కొల్లాపూడి వరుణ్, చిట్టిబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలోని గ్యాస్ సిలిండర్లకు కొరత లేదు ప్రజలు ఆందోళన చెందవద్దు



వికారాబాద్ జిల్లా,లోకల్ గైడ్: జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ వికారాబాద్ జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఒక ప్రకటన లో తెలిపారు.గృహావసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు ఎల్. పీ.జీ సరఫరాలో ఎలాంటి లోటు లేదని, ప్రజలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో గృహ అవసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేర సరఫరా చేసేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగిందని, జిల్లామరియు మండలం వారీగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని, గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్ లను ఎవ్వరైనా అక్రమంగా నిల్వ చేసిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన అట్టి వ్యక్తులపై న చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని , బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 7 ( నిత్యావసర వస్తువుల పరిరక్షణ )చట్టం ప్రకారం కఠినచర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## అమెరికా యు రా యుద్ధం కారణంగా

## కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ స్టాక్స్ తగ్గినప్పటికీ జిల్లాలో డొమెస్టిక్ గ్యాస్ సరఫరాకు ఎలాంటి కొరకలేదు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 14. (లోకల్ గైడ్) అమెరికా ,ఇరాన్ యుద్ధం కారణంగా కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ స్టాక్స్ తగ్గినప్పటికీ జిల్లాలో డొమెస్టిక్ గ్యాస్ సరఫరాకు ఏలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ స్పష్టం చేశారు.గ్యాస్ సరఫరా లేదన్న సాకుతో జిల్లాలోని హాస్టల్లు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల భోజనానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని ప్రిన్సిపాళ్లను,సంక్షేమ శాఖల అధికారులను ఆయన ఆదేశించారు.యుద్ధం కారణంగా ఏర్పడిన ఎల్పీజీ గ్యాస్ కృత్రిమ సరఫరా కొరత నేపథ్యంలో గ్యాస్ సక్రమ సరఫరా, పర్యవేక్షణ విషయమై ప్రభుత్వం "జిల్లా స్థాయి ఇంధన సరఫరా పర్యవేక్షణ కమిటీ" ని ఏర్పాటు చేసిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, పౌరసరఫరాల జిల్లా అధికారి కన్వీనర్ గా,పోలీస్ సూపరింటిండెంట్ , రెవెన్యూ అదనపు కలెక్టర్, ఓఎంసీ రీజనల్ మేనేజర్, ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా పౌరసంబంధాల అధికారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి, అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఎల్పిజి గ్యాస్ సరఫరా ఏజెన్సీల ప్రతినిధులు ఇందులో సభ్యులుగా ఉంటారని తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన "జిల్లా స్థాయి ఇంధన సరఫరా పర్యవేక్షణ కమిటీ" సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా కమర్షియల్ ఎల్పిజి గ్యాస్ సరఫరాలో తేడా రావడం జరిగిందని, యుద్ధము మొదలైనప్పటినుండి గ్యాస్ సరఫరా కొద్దిగా తగ్గినప్పటికీ గడిచిన నాలుగు రోజుల నుండి మాత్రమే జిల్లాలో సమస్య వచ్చిందని తెలిపారు. అయితే డొమెస్టిక్ గ్యాస్ సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేదని, కమర్షియల్ స్టాక్స్ మాత్రమే తగ్గాయని స్పష్టం చేశారు. గతంలో సిలిండర్ సరఫరాకు 21 రోజుల సమయం ఉండగా, ప్రస్తుతం గ్యాస్ ఏజెన్సీలు దానిని 45 రోజులకు మార్చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రతిరోజు జిల్లాలో సరఫరా అవుతున్న ఎల్పిజి గ్యాస్ , ప్రస్తుత స్టాక్ వివరాలు, ప్రత్యేకించి శనివారం నాటి గ్యాస్ సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలు, హాస్టళ్లలో గ్యాస్ సరఫరా వివరాలను, ప్రతిరోజు వాడే వివరాలను ప్రిన్సిపాల్స్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు మాట్లాడుతూ యుద్ధం కారణంగా కమర్షియల్ గ్యాస్ సరఫరా కొద్దిగా తగ్గిందని,అయితే ఆందోళనతో బుకింగ్స్ ఎక్కువగా పెరిగాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డొమెస్టిక్ ఎల్ పి జి గ్యాస్ సరఫరా లో ఎలాంటి తేడాలు లేనందున డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ సరఫరా ఎట్టి పరిస్థితులలో ఆగకూడదని చెప్పారు. గ్యాస్ ఏజెన్సీలు ఎప్పటిలాగే డెలివరీ చేయాలని, ఎక్కడ డెలివరీ ఆపకూడదని, ప్రతిరోజు గ్యాస్ డెలివరీ ఉండాలని, ఏ రోజు కా రోజు డెలివరీ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో ఎల్ పి జి గ్యాస్ ను బ్లాక్ చేయడం, లేదా డొమెస్టిక్ సిలిండర్ లను కమర్షియల్ కు వాడడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటివరకు డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ కు వినియోగించినందుకుగాను 22 మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ డ్రైవ్ నిరంతరం కొనసాగుతుందని ఆయన చెప్పారు . ప్రజలు అనవసరంగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని, అవసరం ఉంటేనే బుక్ చేసుకోవాలని, అలాగే హాస్టళ్లు, పాఠశాలల ప్రిన్సిపాల్స్ సైతం ఆందోళనలకు గురై నెలరోజులకు సరిపడా గ్యాస్ ముందే బుక్ చేయవద్దని, వారానికి సరిపడా గ్యాస్ ను మాత్రమే బుక్ చేయాలని,వారం తర్వాత తిరిగి బుక్ చేసుకోవాలని చెప్పారు. గ్యాస్ ఏజెన్సీలు సీనియార్టీ ప్రకారం గ్యాస్ సరఫరా చేయాలని, ఏజెన్సీలు రూపొందించిన ఇండెంట్ ఫార్మేట్ ను ప్రిన్సిపల్స్ సంతకం చేసి సంబంధిత ఏజెన్సీకి పంపిస్తే వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారని స్పష్టం చేశారు. ఏజెన్సీలు ప్రతిరోజు గ్యాస్ డెలివరీ అయ్యేలా చూడాలని,ఎక్కడ డెలివరీ ఆపకూడదని, అలాగే నో స్టాక్స్ ఉండరాదని, ఏ రోజు డెలివరీ అదే రోజు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైనా బ్లాక్ మార్కెటింగ్ చేయడం,డెలివరీ బాయ్స్ ఎక్కువ డబ్బులు తీసుకోవడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామనే విషయాన్ని క్షేత్రస్థాయి సిబ్బందికి సైతం తెలియజేయాలని చెప్పారు. అలాగే జిల్లా దాటి ఇతర ప్రాంతానికి గ్యాస్ వెళ్లకుండా కట్టుబద్ధమైన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా అక్రమంగా గ్యాస్ సరఫరా చేస్తున్నా, గ్యాస్ కలిగి ఉన్న సీజ్ చేయాలని, ప్రతి విద్యా సంస్థ,ఆసుపత్రులు ప్రతిరోజు గ్యాస్ పరిస్థితిపై సమీక్షించాలన్నారు. ఈ సందర్భంగా కమర్షియల్ గ్యాస్ సరఫరా అవుతున్న జిల్లాలోని అన్ని హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకు గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైతే కమర్షియల్ స్థానంలో డొమెస్టిక్ సిలిండర్లను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు జిల్లా స్థాయి కమిటీ తీర్మానం చేసింది. ఏ ఎస్ పి రమేష్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రాంపతి, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, కేజీబీవీ, మహాత్మ జ్యోతిబాపూలే ,మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్లు, సంక్షేమ హాస్టళ్ల ఆర్సివోలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,ఈ సమావేశానికి హాజరయ్యారు.

## మామిళ్లగూడెం వివిసి ఫంక్షన్ హాల్‌లో సర్వజ్ఞ స్కూల్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ, సుద్దాల అశోక్ తేజ హాజరయ్యారు.



ఖమ్మం :లోకల్ గైడ్ :కార్యక్రమ కిప్రారంభంలో మేయర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, విలువలు అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి విజయవంతంగా ముగిసింది.

## ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలు పంపిణీ ....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని బాబుక్యాంపు జామా మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు,తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి,బెల్లంపల్లి మండల తహసిల్దార్ కృష్ణ,మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి,చైర్ పర్సన్ స్వాతి లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు.నియోజకవర్గానికి 3లక్షల రూపాయలు కేటాయించి 750తోఫా కిట్లు అందించినట్లు తెలిపారు.అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## అశ్వారావుపేట అభివృద్దే లక్ష్యం

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శనివారం మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. పర్యటనలో భాగంగా తొలుత రెడ్డిగూడెం పంచాయతీలోని కొండరెడ్డి గిరిజన కుటుంబాలను ఎమ్మెల్యే కలిశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ పేదలు, గిరిజనులు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. అనంతరం చెన్నాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులను ఆశీర్వదించారు. గ్రామాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా ఎమ్మెల్యే కీలక అడుగులు వేశారు. నారాయణపురం, కోయరంగాపురం, గుమ్మడవల్లి, బచ్చువారిగూడెం, తిరుమలకుంట, మామిళ్లవారిగూడెం, ఊట్లపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించబోయే సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. మట్టి రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వినాయకపురం ముత్యాలమ్మ ఆలయ సమీపంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించడంతో పాటు, భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. త్వరలో జరగనున్న చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, రవాణా ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మండలంలో జరుగుతున్న పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ పర్యటనలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మా రాంబాబు, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఎమ్మార్వో రామకృష్ణ, ఎంపీడీవో అప్పారావు, వివిధ శాఖల అధికారులు ఏఈలు, ఏడీలు, కాంగ్రెస్ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.వేమనపల్లి మండలంలోని దస్నాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మడే శ్రీనివాస్,పలువురు సభ్యులతో పాటు సుమారు100 మంది,అదేవిధంగా వేమనపల్లి మండలంలోని కేతనపల్లి గ్రామపంచాయతీకి చెందిన గంగపుత్ర సంఘం నాయకులు,సభ్యులు సుమారు 50మంది బెల్లంపల్లి ఎమ్మెల్యే సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి,పార్టీ బలోపేతానికి అందరు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేమనపల్లి మండలం మాజీ జెడ్పిటిసి ఆర్ సంతోష్ కుమార్,వేమనపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ,మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు నీల్వాయి సర్పంచ్ చెన్నూరి సమ్మయ్య,వేమనపల్లి సర్పంచ్ ఉప్పుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి.

- మీ అమూల్యమైన ఓటుతో ఆదరించండి.

- అధ్యక్ష అభ్యర్థి కోట మురళి కృష్ణ



**లోకల్ గైడ్/ తాండూర్: మీ అమూల్యమైన ఓటుతో నన్నుగెలిపిస్తే ఆర్యవైశ్యుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని కోట మురళీకృష్ణ పేర్కొన్నారు. శనివారం 2026- 28 సంవత్సర కాల పరిమితికి గాను ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా, కోట మురళి కృష్ణ ప్యానల్ కు మద్దతు తెలుపుతూ తాండూరు పట్టణంలోని నగరేశ్వర టెంపుల్, వినాయక చౌక్, శాంతి మాల్ చౌక్, బద్వేశ్వర గుడి, గాంధీ చౌక్ వీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. ఈ నేపథ్యంలో వాసవి మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కోట మురళికృష్ణ, పోల నవీన్ కుమార్ మాట్లాడుతూ... నేడు జరగబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే ఆర్యవైశ్య సంఘం గౌరవాన్ని నిలబెడతానన్నారు. అంతేకాకుండా ఆర్యవైశ్యుల అభ్యున్నతికి నిరంతరం పాటు పడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట మురళి ప్యానల్ అధ్యక్షులుగా కోట మురళి కృష్ణ ఉపాధ్యక్షులుగా గుబ్బ యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా పోల వేణుగోపాల్, కోశాధికారిగా ఆడికి చర్ల సంజీవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.**

# ఇంజినీరింగ్ ఎగుమతుల జోరు






కోల్‌కతా: జనవరి నెలలో ఇంజినీరింగ్ ఉత్పత్తుల ఎగుమతులు 7 శాతం పెరిగి 9.42 బిలియన్ డాలర్లుగా (రూ.82వేల కోట్లు) ఉన్నట్టు 'ఇంజినీరింగ్ ఎగుమతుల ప్రోత్సాహక మండలి' (ఈఈపీసీ) ప్రకటించింది. ముఖ్యంగా అమెరికాకు 18 శాతం అధికంగా 1.62 బిలియన్ డాలర్ల (రూ.14వేల కోట్లు) విలువైన ఇంజినీరింగ్ ఎగుమతులు జరిగినట్టు తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్య కాలంలో మొత్తం ఇంజినీరింగ్ ఎగుమతులు క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చి చూస్తే 10 శాతం ఎగసి 97 బిలియన్ డాలర్లకు (రూ.8.43 లక్షల కోట్లు) చేరినట్టు ఈఈపీసీ వెల్లడించింది. ఈ కాలంలో యూఎస్‌కు ఇంజినీరింగ్ ఎగుమతులు 9 శాతం పెరిగి 15.60 బిలియన్ డాలర్లుగా (రూ.1.37 లక్షల కోట్లు) ఉన్నట్టు తెలిపింది. ముఖ్యంగా యూఏఈకి ఎగుమతుల్లో పటిష్ట వృద్ధి నమోదైంది. జనవరిలో 56 శాతం పెరిగి 610 మిలియన్ డాలర్లకు చేరగా.. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జనవరి మధ్యకాలంలో చూసినా 45 శాతం ఎగసి 6.87 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు ఈఈపీసీ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జర్మనీ, మెక్సికో, టర్కీ, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, జపాన్, నేపాల్, బంగ్లాదేశ్‌లకు జనవరి నెలలో ఇంజినీరింగ్ ఎగుమతులు పెరిగాయి. అదే సమయంలో యూకే, సౌదీ అరేబియా, మలేషియా, చైనా, ఇటలీ, స్పెయిన్‌లకు తగ్గాయి. జనవరి నెలకు దేశ మొత్తం వస్తు ఎగుమతుల్లో ఇంజినీరింగ్ ఉత్పత్తుల వాటా 25.86 శాతంగా ఉంది.

సవాళ్ల మధ్య రాణించిన ఎగుమతులు..

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలకుతోడు వాణిజ్య రక్షణాత్మక ధోరణులు కొనసాగుతున్న తరుణంలోనూ దేశ ఇంజినీరింగ్ రంగం ఎగుమతుల పరంగా బలమైన వృద్ధిని చూపించినట్టు ఈఈపీసీ పేర్కొంది. అయితే, అంతర్జాతీయ వాణిజ్య విధానాల్లో వస్తున్న మార్పులు దేశ వ్యాపార సంస్థలపై అసాధారణ స్థాయిలో ఒత్తిళ్లను పెంచే ప్రమాదం లేకపోలేదని ఈఈపీసీ ఇండియా ఛైర్మన్ పంకజ్ చద్దా పేర్కొన్నారు. కార్మిక శాఖ పరిధిలో పనిచేసే ఈఈపీసీ ఇండియా.. ఎగుమతులను సులభతరం చేయడంతోపాటు, ఎంఎస్ఎంఈలు ప్రమాణాలను పెంచుకోవడానికి, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థతో అనుసంధానం కావడానికి సేవలు అందిస్తుంటుంది. యూఎస్ తాజా టారిఫ్‌లు రానున్న రోజుల్లో ఎగుమతిదారులు ఎదుర్కోనున్న సవాళ్లను తెలియజేస్తున్నట్టు ఈఈపీసీ ఛైర్మన్ చద్దా పేర్కొన్నారు. ఎగుమతిదారులు పోటీతత్వాన్ని కొనసాగించేందుకు రుణ సాయం, టెక్నాలజీ పరంగా ప్రభుత్వం నుంచి మద్దతు కొనసాగాల్సి ఉందన్నారు.

# ఈ ఏడాదే భారత్‌లోకి చిన్న ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ



స్వీడిష్ లగ్జరీ కార్ల దిగ్గజం వోల్వో తమ చిన్న ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఈఎక్స్30ని ఈ ఏడాదే భారత మార్కెట్లో ప్రవేశపెట్టే యోచనలో ఉంది. దేశీయంగా ఏటా ఒక ఎలక్ట్రిక్ కారును ప్రవేశపెట్టాలనే వ్యూహానికి అనుగుణంగా దీన్ని తీసుకురానున్నట్లు సంస్థ ఎండీ జ్యోతి మల్హోత్రా తెలిపారు. మిగతా కార్లలాగానే ఈ వాహనాన్ని బెంగళూరు ప్లాంటులో అసెంబుల్ చేసి విక్రయించాలని భావిస్తున్నామని, ప్రస్తుతం సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ఓ కొత్త సెగ్మెంట్ సృష్టించడం ద్వారా ఇది దేశీయంగా ఈవీల వినియోగం మరింతగా పెరిగేందుకు ఉపయోగపడగలదని మల్హోత్రా చెప్పారు. గతేడాది తాము భారత్‌లో విక్రయించిన ప్రతి నాలుగు కార్లలో ఒకటి ఎలక్ట్రిక్‌దని ఆయన వివరించారు. ఈ విభాగంలో ఎక్స్‌సీ40, సీ40 అని తమకు రెండే కార్లు ఉన్నప్పటికీ వీటి అమ్మకాలు తమ మొత్తం కార్ల విక్రయాల్లో దాదాపు పాతిక శాతానికి చేరినట్లు మల్హోత్రా చెప్పారు. ప్రస్తుతం మాస్ మార్కెట్ విభాగంలో ఎలక్ట్రిక్ కార్ల వినియోగం రెండు శాతంగానే ఉన్నప్పటికీ లగ్జరీ సెగ్మెంట్లో 6-7 శాతంగా ఉన్నట్లు వివరించారు. 2030 నాటికి అంతర్జాతీయంగా 90-100 శాతం ఆదాయాలను ఎలక్ట్రిక్ కార్ల నుంచే ఆర్జించాలనే లక్ష్యం దిశగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం..ఇది 427 హెచ్‌పీ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కేవలం 3.6 సెకన్లలో 0-100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. %జుశ%30 రెండు బ్యాటరీ వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది. 51 కిలోవాట్ల లిథియం-ఐరన్-ఫాస్ఫేట్ (ఎల్ఎఫ్‌పీ) బ్యాటరీ, 69 కిలోవాట్ల నికెల్-మాంగనీస్-కోబాల్ట్ (ఎన్ఎంసీ) బ్యాటరీలో వస్తుంది. గరిష్ఠంగా అధిక సామర్థ్యం ఉన్న బ్యాటరీ వేరియంట్ ఒకసారి ఛార్జ్ చేస్తే 474 కి.మీ వరకు ప్రయాణిస్తుంది.






# కార్మిక శక్తిలో 70 శాతం మహిళలే



## 2047 నాటికి వికసిత్ భారత్ సాధిస్తాం

### కేంద్ర కార్మిక శాఖ సెక్రటరీ సుమిత

న్యూఢిల్లీ: 2047 నాటికి వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన దేశం) లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి సుమితా ద ా ( ఎ ా ప్రకటించారు. అప్పటికి శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని 70 శాతానికి పెంచనున్నట్టు చెప్పారు. సేవల రంగంలో మహిళల ప్రాతినిధ్యంపై సీఐఐ నిర్వహించిన సదస్సులో భాగంగా ఆమె మాట్లాడారు.కొన్ని రంగాల్లో మహిళలు మరింత పెద్ద ఎత్తున పాలుపంచుకునేందుకు గొప్ప అవకాశాలున్నట్టు చెప్పారు. జాతీయ విద్యా విధానం కింద మహిళల విద్యార్హతల పెంపుపై దృష్టి సారించాల్సి ఉందన్నారు. మహిళల ఆధ్వర్యంలోని స్టార్టప్‌లు, సంస్థలకు వెంచర్ క్యాపిటల్ మద్దతుకు పిలుపునిచ్చారు. "మహిళా వ్యాపారవేత్తలకు వెంచర్ క్యాపిటల్ మద్దతు ఎంతో కీలకం. వారు నాయకులుగా మారేందుకు, నిర్ణయాలు తీసుకునేందుకు మార్గదర్శకం అవసరం"అని సుమిత దా(వా పేర్కొన్నారు.

వివక్ష ..

శ్రామికశక్తిలో మరింత మంది మహిళలు భాగస్వాములు కాకుండా వివక్ష వారిని అడ్డుకుంటున్నట్టు సుమితా దా(వా పేర్కొన్నారు. వేతనం, నాయకత్వ బాధ్యతల్లో, ఉద్యోగ భద్రతలో అసమానతలు ఉన్నట్టు చెప్పారు. అయితే గడిచిన ఆరేళ్లలో ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల పాత్ర పెరిగినట్టు చెప్పారు. అలాగే, విద్యావంతులైన మహిళలు ఉద్యోగాల్లో చేరడంలో, స్థిరమైన ఆర్జనలోనూ పురోగతి ఉన్నట్టు వివరించారు. "టెక్నాలజీ, ఫైనాన్స్ రంగాలతోపాటు తయారీలోనూ మహిళలు రాణిస్తుండడాన్ని చూస్తున్నాం. మహిళలకు సంబంధించి వర్కర్ పాపులేషన్ రేషియో (డబ్ల్యూపీఆర్) గత ఆరేళ్లలో రెట్టింపైనట్టు డేటా తెలియజేస్తోంది"అని సుమితా దా(వా చెప్పారు.

హిందుస్థాన్ జింక్‌లో 30 శాతం మహిళలే

2030 నాటికి తమ కంపెనీ ఉద్యోగుల్లో 30 శాతం మహిళలే ఉండాలన్న లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఉన్నట్టు వేదాంత గ్రూప్ కంపెనీ హిందుస్థాన్ జింక్ (హెచ్‌జెడ్ఎల్) ప్రకటించింది. ప్రస్తుతం హిందుస్థాన్ జింక్ ఉద్యోగుల్లో మహిళలు 25% ఉన్నారు.




# సంపన్న భారతం!

## 2024లో 6 శాతం పెరిగిన మిలియనీర్లుబీ 85,698కి చేరిక

## 191 మంది బిలియనీర్లు

## నైట్ ఫ్రాంక్ 'వెల్త్ రిపోర్ట్ 2025'లో వెల్లడి



న్యూఢిల్లీ: సంపద సృష్టి దన్నుతో దేశీయంగా కుబేరుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.2024లో 10 మిలియన్ డాలర్లకు పైగా సంపద ఉన్న వ్యక్తుల (హెచ్ఎన్‌డబ్ల్యూఐ) సంఖ్య 6 శాతం పెరిగి 85,698కి చేరింది. 2028 నాటికి ఇది 93,753కి చేరుతుందని అంచనా. ఇక అపర కుబేరుల్లాంటి బిలియనీర్ల సంఖ్య మరో 26 పెరిగి 191కి చేరింది. 2019లో బిలియనీర్ల సంఖ్య 7గా ఉండేది.

నైట్ ఫ్రాంక్ విడుదల చేసిన 'ది వెల్త్ రిపోర్ట్ 2025'లో ఈ అంశాలు వెల్లడయ్యాయి. హెచ్ఎన్‌డబ్ల్యూఐల జనాభా పెరుగు తుండటమనేది దీర్ఘకాలికంగా పటిష్టమైన ఆర్థిక వృద్ధి, పెట్టుబడులకు అవకాశాలు పెరుగు తుండటం, లగ్జరీ మార్కెట్ విస్త రిస్తుండటం తదితర అంశాలను సూచిస్తోందని నివేదిక పేర్కొంది. భారతీయ బిలియనీర్ల మొత్తం సంపద సుమారు 950 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా. ఈ విషయంలో అమెరికా (5.7 ట్రిలియన్ డాలర్లు), చైనా (1.34 ట్రిలియన్ డాలర్లు) తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. హెచ్ఎన్‌డబ్ల్యూఐల విషయంలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. అమెరికా (9,05,413 మంది) అగ్రస్థానంలో, చైనా (4,71,634 మంది), జపాన్ (1,22,119 మంది) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. అంతర్జాతీయంగా చూస్తే 3.7 శాతం మంది హెచ్ఎన్‌డబ్ల్యూఐలు భారత్‌లో ఉన్నారు. 'ఎంట్రప్రెన్యూర్‌షిప్, కొత్త పరిశ్రమల దన్నుతో భారత్‌లో హెచ్ఎన్‌డబ్ల్యూఐల సంఖ్య అసాధారణంగా వృద్ధి చెందుతోంది. దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలను, ఆర్థికంగా ఒడిదుడుకులను తట్టుకుని నిలబడగలిగే సామర్థ్యాలను దేశీయంగా పెరుగుతున్న సంపద సూచిస్తోంది' అని నైట్ ఫ్రాంక్ ఇండియా సీఎండీ శిశిర్ బైజల్ తెలిపారు.

### హ్యాండ్‌బ్యాగ్‌లపై మక్కువ ..

రియల్ ఎస్టేట్ నుంచి గ్లోబల్ ఈక్విటీల వరకు సంపన్నుల పెట్టుబడుల ధోరణులు కూడా మారుతున్నాయి. ఇందుకు సంబంధించిన నైట్ ఫ్రాంక్ లగ్జరీ ఇన్వెస్ట్‌మెంట్ ఇండెక్స్ (కేఎఫ్ఎల్ఐఐ) ప్రకారం గతేడాది అయిదు సాధనాలకు మాత్రమే డిమాండ్ నెలకొంది. అభిరుచులను బట్టి సంపన్నులు పెట్టుబడులు పెట్టే 10 సాధనాలను (లగ్జరీ కలెక్టబుల్స్) ఈ సూచీ మదింపు చేస్తుంది. దీని ప్రకారం లగ్జరీ హ్యాండ్ బ్యాగ్‌ల ధరలు 2.8 శాతం పెరగ్గా, ఆభరణాలు 2.3 శాతం, నాణేలు 2.1 శాతం, వాచీలు 1.7 శాతం, క్లాసిక్ కార్లు 1.2 శాతం పెరిగాయి. లగ్జరీ పెట్టుబడి సాధనంగా ఉండే ఆర్ట్ ధరలు అత్యధికంగా 18.3 శాతం పడిపోయాయి.

2023లో రెండంకెల స్థాయిలో వృద్ధి చెందిన ఈ విభాగంలో ధరలు, ప్రస్తుతం కోవిడ్-19 సంక్షోభ స్థాయి కన్నా దిగువకు తగ్గిపోయాయి. ఇక వైన్ రేట్లు 9.1 శాతం, ఫర్నిచర్ ధరలు 2.8 శాతం, రంగుల డైమండ్లు 2.2 శాతం తగ్గాయి. అరుదైన విస్కీ రేట్లు 9 శాతం క్షీణించాయి. 2022 వేసవి నాటి గరిష్ట స్థాయి నుంచి 19.3 శాతం పడిపోయాయి. లగ్జరీ కలెక్టబుల్స్ దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లకు మెరుగైన రాబడులు అందించినట్లు నైట్ ఫ్రాంక్ గ్లోబల్ హెడ్ (రీసెర్చ్) లియామ్ బెయిలీ తెలిపారు. 'వీటిలో 2005లో 1 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టి ఉంటే, కేఎఫ్ఎల్ఐఐ ప్రకారం వాటి విలువ ప్రస్తుతం 5.4 మిలియన్ డాలర్లుగా ఉండేది. అదే మొత్తాన్ని ఎస్అండ్‌పీ 500లో ఇన్వెస్ట్ చేసి ఉంటే 5 మిలియన్ డాలర్లే అయ్యేది' అని పేర్కొన్నారు.

### దేశీయంగా

లగ్జరీ ఇళ్లలో ఢిల్లీ టాప్.. లగ్జరీ హౌసింగ్ సెగ్మెంట్‌లో ఢిల్లీ, బెంగళూరులో రేట్లు గణనీయంగా పెరిగాయి. ఇందుకు సంబంధించిన ప్రైమ్ ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ ఇండెక్స్ (పీఐఆర్ఐ) 2023తో పోలిస్తే 2024లో 3.6 శాతం పెరిగింది. దీని ప్రకారం విలాసవంతమైన నివాస గృహాల ధరలు 6.7 శాతం పెరగడంతో అంతర్జాతీయంగా టాప్ 100 నగరాల్లో ఢిల్లీ 37వ స్థానం నుంచి 18వ స్థానానికి ఎగబాకింది. బెంగళూరు 59వ ర్యాంకు నుంచి 40వ ర్యాంకుకు పెరగ్గా, ముంబై మాత్రం 13 ర్యాంకులు తగ్గి 21 స్థానానికి పడిపోయింది. అంతర్జాతీయ స్థాయిలో 18.4 శాతం రేట్ల వృద్ధితో సియోల్ అగ్రస్థానంలోనూ, మనీలా (17.9 శాతం), దుబాయ్ (16.9 శాతం) వరుసగా రెండు, మూడు స్థానాల్లోనూ ఉన్నాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, లగ్జరీ ప్రాపర్టీలకు డిమాండ్ దన్నుతో హై-ఎండ్ రియల్ ఎస్టేట్ విభాగంలో ఈ నగరాలు ఆకర్షణీయంగా మారడాన్ని తాజా ర్యాంకులు సూచిస్తున్నట్లు బైజల్ తెలిపారు.



# మైక్రోసాఫ్ట్ డౌన్..

## ఇమెయిల్, యాప్ లు వాడే వాళ్లకు తీవ్ర ఇబ్బందులు




: మైక్రోసాఫ్ట్ మరోసారి డౌన్ అయింది. దీని కారణంగా పెద్ద సంఖ్యలో వినియోగదారులు తీవ్రసమస్యలను ఎదుర్కొంటున్నారు. దాదాపు ఏడు నెలల క్రితం గతేడాది జూలైలో మైక్రోసాఫ్ట్ అంతరాయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న బ్యాంకులపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఈసారి కంపెనీ మైక్రోసాఫ్ట్ ఔట్‌లుక్, మైక్రోసాఫ్ట్ 365, ఇతర సర్వీసులలో అంతరాయం సమస్య వేలాది మంది వినియోగదారులను ఇబ్బందులకు గురిచేసింది. మైక్రోసాఫ్ట్ పని చేయక పోవడంతో వినియోగదారులు ఇమెయిల్ అకౌంట్లలోకి లాగిన్ అవ్వడంలో.. మైక్రోసాఫ్ట్ యాప్‌లను ప్రాసెస్ చేయడంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. 37,000 కంటే ఎక్కువ మంది వినియోగదారులు మైక్రోసాఫ్ట్ అవుట్ లుక్ ను ఉపయో గించలేకపోతున్నామని సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదులు చేశారు. అయితే 24 000 మంది వినియోగదారులు మైక్రోసాఫ్ట్ 365 సర్వీసును ఉపయోగిం చలేక పోతున్నామని ఫిర్యాదులు చేశారు. ఇది మాత్రమే కాదు, కొంతమంది మైక్రోసాఫ్ట్ టీమ్స్ ను యాక్సెస్ చేయడంలో కూడా సమ స్యలను ఎదుర్కొన్నారు. ఈ అంతరాయం కారణంగా, చికాగో, న్యూయార్క్, లాస్ ఏంజిల్స్‌లలో నివసించే వినియోగదారులు తీవ్ర సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. అంతరాయం తర్వాత వినియోగదారులు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో కంపెనీకి ఫిర్యాదు చేయడం మొదలు పెట్టారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులకు కంపెనీ స్పందించింది. ఈ అంత రాయం సమస్య త్వరలో పరిష్క రించబడుతుందని వినియోగదారులకు హామీ ఇచ్చింది. వినియోగదారుల ఫిర్యా దులు పేరుకుపోవడంతో.. ఆ కంపెనీ అంతరాయానికి కారణాన్ని గుర్తించామని పేర్కొంటూ మరొక పోస్ట్ చేసింది. సమ స్యకు కారణమైన కోడ్‌ను తీసివేశామని.. తమ టెక్నికల్ టీం ఇప్పుడు రికవరీ ప్రక్రియను పర్యవేక్షిస్తోందని తెలిపింది. చాలా సేవలు తిరిగి ప్రారంభం అయ్యాయని కంపెనీ ధృవీకరించింది.

### జూలై 2024లో ఏం జరిగింది?

గతేడాది జూలైలో మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్‌లో సమస్య కారణంగా ప్రపంచ వ్యవస్థ నిలిచిపోయింది. దీని కారణంగా భారతదేశంలోనే కాకుండా వివిధ దేశాలలో కూడా కంపెనీల సేవలకు అంతరాయం ఏర్పడింది. ఈ కారణంగా విని యోగదారు లు తీవ్ర సమస్యలను ఎదుర్కోవలసి వచ్చి ంది. కంపెనీలు విమా నాలను రద్దు చేయా ల్సి వచ్చింది. దీంతో విమా నయాన రంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఇది మాత్ర మే కాదు, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సర్వర్ కూడా పనిచేయడం ఆగి పోయింది. ఐటి రంగం కూడా కుప్పకూలింది.



## క్యాబేజీ తింటే గుండె సమస్యలే రావు తెలుసా?
# బరువు తగ్గడం కూడా వెర్రీ ఈజీ..

: తరచూ క్యాబేజీని డైట్ లో చేర్చుకుంటే మన శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. క్యాబేజీని కూర లేదా సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. క్యాబేజీ రెగ్యులర్గా కూర లేదా సలాడ్ రూపంలో కూడా తీసుకుంటారు. అయితే ప్రతిరోజు ఎండాకాలం క్యాబేజీ తీసుకోవడం వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు తెలుసుకుందాం .. క్యాబేజీలో ఖనిజాలు పుష్కలం ఇందులో విటమిన్ కే కూడా ఉంటుంది. ఇది ఎముక ఆరోగ్యానికి ఎంతో మంచిది. క్యాబేజీలో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. దీంతో సీజనల్ జబ్బులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మన శరీరాన్ని కావలసిన మంచి పోషణ కూడా ఇది అందిస్తుంది క్యాడ్బులు బరువు నిర్వహణలో ఉన్నవారు క్యాబేజీ తీసుకోవాలి ఇందులో ఫైబర్ ఎక్కువ శాతం ఉంటుంది కాబట్టి కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. మన దగ్గర క్యాబేజీ తీసుకోవడం వల్ల ఫైబర్ కూడా అందుతుంది. తద్వారా బరువు పెరగకుండా ఉంటారు. ఇది ఆరోగ్యకరమైన స్నాక్ అని కూడా చెప్పొచ్చు. క్యాబేజీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించేస్తుంది. అంతేకాదు వాపు సమస్యలకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రెగ్యులర్ గా క్యాబేజీ తీసుకోవడం వల్ల కడుపులో గ్యాస్, అజీర్తి తగ్గిపోతుంది. క్యాబేజీ రెగ్యులర్గా తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యకు ఎఫెక్టీవ్గా పని చేస్తుంది. క్యాబేజీ స్నాక్ రూపంలో కూడా తీసుకోవచ్చు.

ఇంటర్ విద్యార్థులకు బిగ్ అలెర్ట్.. పరీక్షా ఫలితాలు ఏప్రిల్ 22న విడుదల..

ఆరోగ్యానికి మాత్రమే కాదు. అందమైన స్కిన్ కి కూడా క్యాబేజీని తీసుకోవాలి. ఇందులో విటమిన్ సి ఉంటుంది కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. దీంతో మీ చర్మం నిత్య యవ్వనంగా కూడా కనిపిస్తుంది. క్యాబేజీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్ కు వ్యతిరేకంగా పోరాడతాయి. తద్వారా మీ ముఖంపై వృద్ధాప్య ఛాయలు ఆలస్యంగా వస్తాయి . క్యాబేజీలో కీళ్ల నొప్పులు తగ్గించే గుణం ఉంటుంది ఇది కీళ్లనొప్పులు ఆర్థరైటిస్ కి వ్యతిరేకంగా ఉంటుంది యాంటీ ఆక్సిడెంట్లు రాడికల్ డామేజ్ కాకుండా కాపాడుతాయి, వయసు వచ్చే వృద్ధాప్య సమస్యలను ఆలస్యం చేస్తాయి ముఖంపై ఉండే నల్ల మచ్చలను కూడా రాను రాను తగ్గిపోతుంది.



రక్తపోటుతో బాధపడుతున్న వారు క్యాబేజీ తీసుకోవాలి ఇది రక్తపోటు స్థాయిలను నిర్వహిస్తుంది పొటాషియం కలిగి ఉంటుంది.

# ప్రతిరోజు పిస్తా పప్పులు
# ఇలా తింటే డాక్టర్ తో పనే ఉండదు!!

:ప్రతిరోజు డ్రైఫ్రూట్స్ తింటే అనారోగ్యసమస్యల బారిన పడాల్సిన అవసరం లేదంటున్నారు వైద్య నిపుణులు. డ్రైఫూట్స్ లో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి.వీటిని ఆహారంలో చేర్చుకోవడం ఎంతో ముఖ్యం. అయితే డ్రైఫూట్స్లో పిస్తాపప్పు ఒకటి. దీని మనం స్వీట్ల్లో, సలాడ్స్, మిల్క్ షేక్ల్లో ఎక్కువగా ఉపయోగిస్తాము. పిస్తా పప్పులో పోషకాలు సమృద్ధిగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు.

పిస్తా పప్పులు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:

1. పోషక విలువలు: పిస్తా పప్పుల్లో ప్రొటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ %దీ%6, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, రాగి, మాంగనీస్ వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీరానికి కావలసిన శక్తిని అందిచడంలో కీలక ప్రాత పోషిస్తుంది.

2. గుండెకు మేలు: ప్రతిరోజు గుప్పెడు పిస్తా పప్పు తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే మోనోఅన్శాచురేటెడ్, పాలీఅన్శాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ను తగ్గిచడంలో సహాయపడుతాయి. అలాగే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది.

3. బరువు తగ్గడంలో: అధిక బరువు సమస్యతో బాధపడేవారికి పిస్తా పప్పు ఒక మంచి ఎంపిక. ఇందులో ఉండే ప్రొటీన్, ఫైబర్ కడుపు నిండిన భావన ఉంటుంది. దీని వల్ల అతిగా తినాలి అనే కోరిక తగ్గుతుంది. కాబట్టి పిస్తాతో తయారు చేసే ఆహార పదార్థాలు తీసుకోవడం ఎంతో ముఖ్యం. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి.

4. షుగర్ లెవల్స్ అదుపులో: షుగర్ లెవల్స్ను కంట్రోల్ చేయడంలో పిస్తా పప్పుఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరమైన ఆహారం.

5. కంటి చూపు: పిస్తా పప్పుల్లో లుటీన్ , జియాక్సంతిన్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వయస్సులో వచ్చే కంటి సంబంధిత సమస్యలు, ముఖ్యంగా కంటిశుక్లం రాకుండా చేస్తాయి. కాబట్టి పిస్తా పప్పు తీసుకోవడం చాలా మంచిది.

6. జీర్ణవ్యవస్థ: మలబద్ధకం, గ్యాస్ ఇతర జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా పిస్తా తీసుకోవడం మంచిది. ఎందుకంటే ఇందులో ఫైబర్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది ప్రేగు కదలికలను పెంచడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా పని చేస్తుంది. మంచి బ్యాక్టీరియాను ఉత్పత్తి చేస్తుంది.

7. యాంటీఆక్సిడెంట్లు: పిస్తా పప్పుల్లో టోకోఫెరోల్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్తో పోరాడి సహాయపడుతాయి. దీని వల్ల క్యాన్సర్ , ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షిస్తాయి.

8. మెదడు పనితీరులో: పిస్తా పప్పుల్లో విటమిన్ %దీ%6 పుష్కలంగా లభిస్తుంది.అంతేకాకుండా ఇది మెదడు పనితీరును మెరుగుపరచడంలో, నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో బాగా సహాయపడుతుంది.

9. రోగనిరోధక శక్తి: పిస్తా పప్పుల్లో ఉండే విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుచుతుంది. దీంతో పాటు విటమిన్ %దీ%6 రోగనిరోధక కణాల ఉత్పత్తికి, పనితీరులో సహాయపడుతాయి.

10. ఆరోగ్యమైన చర్మం: పిస్తా పప్పుల్లో ఉండే విటమిన్ %జు%, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని రక్షిస్తాయి. ఇవి మొటిమలు, మచ్చలు, చర్మం సమస్యలు రాకుండా చేస్తాయి. పిస్తా వల్ల చర్మం ఎల్లప్పుడు యవ్వనంగా ఉంటుంది.

11. ఎముకలు దృఢంగా: పిస్తా పప్పుల్లో ఫాస్పరస్ , మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉంటాయి కీళ్ళ నొప్పి సమస్యల రాకుండా చేస్తాయి.

12. రక్తహీనత సమస్య: పిస్తా పప్పుల్లో ఐరన్ కూడా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. మహిళలు ప్రతిరోజు తినడం చాలా మంచిది.

కాబట్టి పిస్తా పప్పులను ప్రతిరోజు ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఈ ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అయితే ఏదైనా మితంగా తీసుకోవడం ముఖ్యం. రోజు గుప్పెడు పిస్తా పప్పులు తింటే మంచిది.





# బ్రోకలీ గురించి ఈ విషయాలు తెలుస్తే అసలు విడిచిపెట్టరు..!

: నేటికాలంలో చాలా మంది ఆరోగ్యకరమైన జీవనశైలి వాటు మక్కువ చూపుతున్నారు. ఆరోగ్యంగా ఉండడం కోసం పండ్లు, కూరగాయాలు, సలాడ్స్ వంటివి తినడానికి ఇష్టపడుతున్నారు.అందులో బ్రోకలీ ఒకటి. ఇందులో బోలెడు పోషకాలు ఉంటాయి. ఇది క్రూసిఫెరస్ కుటుంబానికి చెందినది. దీనిలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. బ్రోకలీని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు గురించి మనం తెలుసుకుందాం.

బ్రోకలీ ఆరోగ్య లాభాలు:


క్యాన్సర్ బారిన పడకుండా: బ్రోకలీలో ఉండే సల్ఫోరాఫేన్ వంటి సమ్మేళనాలు కొన్ని రకాల క్యాన్సర్ కణాల పెరుగుదలను తొలగించడంలో కీలక ప్రాత పోషిస్తాయి. ముఖ్యంగా ప్రోస్టేట్, రొమ్ము, పెద్దప్రేగు, ఊపిరితిత్తుల క్యాన్సర్ల వంటి సమస్యల బారిన పడకుండా రక్షిస్తాయి..గుండె సంబంధిత సమస్యలు: బ్రోకలీలో ఉండే ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే పొటాషియం రక్తపోటును కంట్రోల్ చేస్తుంది.జీర్ణక్రియవ్యవస్థ పనితీరు: బ్రోకలీలో అధిక మొత్తంలో ఉండే ఫైబర్ మలబద్ధకం, గ్యాస్, ప్రేగు, కడుపు నొప్పి, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది మంచి బ్యాక్టీరియా వృద్ధికి తోడ్పడుతుంది.రోగనిరోధక శక్తి: బ్రోకలీలో విటమిన్ సి పుష్కలంగా దొరుతుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో కీలక ప్రాత పోషిస్తుంది. దీని వల్ల శరీరం ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా చేస్తుంది.ఎముకలు బలంగా: బ్రోకలీలో విటమిన్ కె, కాల్షియం ఎక్కువగా ఉంటాయి.

ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. విటమిన్ కె ఎముకల సంబంధిత వ్యాధు బారిన పడకుండా సహాయపడుతుంది.చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: బ్రోకలీలో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించడంలో సహాయపడతాయి. ఇది చర్మం యవ్వనంగా , ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.

కంటి చూపును మెరుగు పరుస్తుంది: బ్రోకలీలో లుటీన్, జియాక్సంతిన్ వంటి కెరోటినాయిడ్లు ఉంటాయి. ఇవి కళ్ళను వయస్సు సంబంధిత క్షీణత నుంచి రక్షించడంలో కూడా సహాయ పడతాయి.బ్రోకలీని ఉడికించి, ఆవిరిలో ఉడికించి లేదా పచ్చిగా సలాడ్లలో తీసుకోవచ్చు. కాబట్టి మీ ఆహారంలో బ్రోకలీని భాగంగా చేసుకోవడం చాలా మంచిదని వైద్యులు చెబుతున్నారు. మీరు దీంతో ఎన్నో రకాల వంటలు చేసుకోవచ్చు. పిల్లలు, పెద్దలు తినడం వల్ల ఈ పైన తెలిపిన లాభాలను పొందవచ్చు.

## మామిడి పండు కాల్షియం కార్బైడ్తో పండిందా..
## ఈ విధంగా తెలుసుకోండి..?





: వేసవికాలం రాగానే ముందుగా అందరికీ గుర్తొచ్చేది మామిడిపండ్లు. మండే వేడి, చెమట, వడదెబ్బ, నిర్జలీకరణం వంటివి వచ్చినప్పటికీ..సమ్మర్లో మామిడి పండ్లకు కూడా బాగా డిమాండ్ ఉంటుంది.అయితే మామిడి పండ్లు సహజంగా తీపిగా ఉన్నప్పటికీ.. కొన్నిసార్లు కాల్షియం కార్బైడ్ను ఉపయోగించి కృత్రిమంగా పండిస్తారు. కానీ భారతదేశంలో పండ్లను పండించడానికి కాల్షియం కార్బైడ్ వాడటం నిషేధించారు.భారత ఆహార భద్రత, ప్రమాణాల అథారిటీ (%ఖీూూఎ×%) విడుదల చేసే ఎసిటిలీన్ వాయువుతో సంబంధం ఉన్న ఆరోగ్య సమస్యల కారణంగా దీనిని ఉపయోగించడాన్ని నిషేధించింది. ఈ వాయువులో ఆర్సెనిక్, భాస్వరం వంటి హానికరమైనవి ఉంటాయి. అయినప్పటికీ ఈ రసాయనం మార్కెట్లోకి ప్రవేశిస్తుంది. దీనిని తరచుగా మామిడి పండ్లను పండించడానికి ఉపయోగిస్తారని సమాచారం. తద్వారా వినియోగదారులకు అనేక ఆరోగ్య ప్రమాదాలు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు.తొక్కలో ఏకరూపత ఉండేలా చూడండి: మామిడి పండు అంతటా ఏకరూపతతో కనిపించాలి. ఒక భాగం మరొక భాగం కంటే భిన్నంగా కనిపిస్తే.. అది హెచ్చరిక సంకేతం కావచ్చు. మామిడి తొక్క మీద నల్లటి చుక్కలు ఉన్నాయా అని చూడండి. అలాగే మామిడి పండు గట్టిగా ఉండాలి. మెత్తగా ఉండకూడదు (అది ఎక్కువగా పండినట్లయితే తప్ప). పండని మామిడి మెత్తగా అనిపించడం మంచి సంకేతం కాదు.నీటి పరీక్ష: ఒక కూజాలో నీళ్లు నింపి మామిడికాయను అందులో ముంచండి. అది మునిగిపోతే.. సాధారణంగా వెళ్లడం మంచిది. ఎందుకంటే కాల్షియం కార్బైడ్ వాడటం వల్ల మామిడిలో గుజ్జు పరిమాణం తగ్గుతుంది. దీంతో ఇది తేలికగా వెళ్లుతుంది. అందువల్ల అది మునిగిపోకుండా తేలుతుందని నిపుణులు వెల్లడిస్తున్నారు.

**గమనిక: పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. దిశ దీనిని ధృవీకరించలేదు. మీ అవగాహన సం నిపుణులు అందించిన సమాచారం మాత్రమే అందిస్తున్నాం. పై వార్తలో మీకు అనుమానాలు ఉంటే కనుక నిపుణులకు సం ప్రదించగలరు.**

## మార్నింగ్ రన్నింగ్, వాకింగ్ కంటే ముందుగా ఈ తప్పులు అసలే చేయకండి



: మార్నింగ్ రన్నింగ్ , వాకింగ్ అనేది హెల్తీ లైఫ్ కు మంచి అలవాటు. శరీరం, మనసు ఉత్తేజంగా, రోజంతా ఉత్సాహంగా ఉంచడంలో ఈ మార్నింగ్ వాక్, రన్నింగ్, జాగింగ్ ఎంతో ఉపయోగపడతాయి.

అంతేకాదు... అధిక బరువును తగ్గించడంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. అయితే, అంతకంటే ముందు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయాలు కూడా కొన్ని ఉన్నాయి. అవి ఏంటంటే...

1) వాటర్ తాగడం తప్పనిసరి... ఎందుకంటే... వాటర్ తాగకుండా వాకింగ్ వెళ్లకూడదు. ఎందుకంటే రాత్రంతా కనీసం 6 నుండి 8 గంటలపాటు నీరు తాగకుండా ఉండి ఉంటారు. అందుకే మీ శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండాలంటే ఉదయం నిద్ర లేవగానే కనీసం ఒకటి లేదా రెండు గ్లాసులు నీరు తాగాలి.నీరు తాగకుండా వాకింగ్ వెళ్తే, చమట రావడం వల్ల మీ ఒంట్లో ఉండే కొద్దిపాటి నీరు కూడా చమట రూపంలో బయటికి పోవడం వల్ల కొద్దిసేపట్లోనే మీరు అలసిపోతారు. మీ లక్ష్యాన్ని చేరకుండానే అలసటతో మధ్యలోనే వెనుదిరుగాల్సి వస్తుంది. కాదని ముందుకు వెళ్తే... కళ్లు తిరగడం, కండరాలు నొప్పి రావడం, తలనొప్పి లాంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది.

2) లైట్ డైట్

చాలామందివ్యాయామం, వాకింగ్ అనగానే ఖాళీ పొట్టతోనే చేయాలి అనే అపోహలో ఉంటారు. కానీ బలహీనంగా ఉండే వారికి లేదా నీరసంగా ఉన్న సమయంలో ఖాళీ కడుపుతో వాకింగ్ కు వెళ్లొద్దు. అలా చేయడం వల్ల త్వరగా అలసిపోతారు. కొన్నిసార్లు నీరసం ఎక్కువైతే కళ్లు తిరిగి పడిపోవడం కూడా జరుగుతుంది.

అందుకే పరిగడుపున తినగలిగే ఏదైనా ఒక పండు, లేదా జ్యూస్ లాంటి లైట్ డైట్ తీసుకుని వాకింగ్ కు వెళ్లాలి.

3) వాకింగ్ కు ముందు తప్పకుండా వామప్

రాత్రి పడుకున్న సమయంలో కొన్ని గంటల తరబడి కండరాల కదలిక లేకుండా శరీరం బిగుతుగా, పట్టేసినట్లుగా ఉంటుంది. అలాగే వాకింగ్ కు వెళ్తే దీర్ఘ కాలంలో మోకాలి నొప్పులు, కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఎదురవుతాయి. అయితే, 2 లేదా 3 నిమిషాలు వామప్ చేయడం వల్ల కండరాల్లో చలనం వచ్చి వాకింగ్ చేసేట ప్పుడు ఇబ్బంది లేకుండా ఉం టుంది. పాదాలు, మడమ, చేతులు, భుజాలు, నడుం అటు ఇటు తిప్పినా చాలు... ఆ తర్వాత అరగంట మీ శరీరం మీ మాట వింటుంది. సమస్యలు లేకుండా చూసుకుంటుంది.


4) టీ, కాఫీలు వద్దు... లెమన్ వాటర్, జీర వాటర్ ముద్దు

కొంతమందికి నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ వాకింగ్ కు వెళ్ళే ముందు అవి తాగ డం మంచిది కాదు. ముఖ్యంగా కాఫీలోని కెఫైన్ మీ ఒంట్లోని నీటి శాతాన్ని పీల్చుకుంటుంది.

దానికితోడు వాకింగ్ చేసేట ప్పుడు వచ్చే చమట వల్ల బాడీ త్వరగా డీహైడ్రేట్ అయి అంతే త్వరగా అలసిపోతారు.

అది మీ లక్ష్యాన్ని దెబ్బ తీస్తుంది. ఒకవేళ టీ, కాఫీలు అల వాటు ఉంటే, వాటి స్థానంలో నిమ్మకాయ నీరు లేదా జీర వాటర్ లాంటివి తాగాలి.

లెమన్ వాటర్ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. జీర వాటర్ జీర్ణ శక్తిని ఇంప్రూవ్ చేస్తుంది.





## తెల్ల రాగులతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు.. ఏంటో తెలుసుకోండి!

కరోనా మహమ్మారి తర్వాత ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపు తున్నారు. ఆరోగ్య కరమైన జీవనశైలిని అలవరుచు కోవటంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాలను తినేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రధానంగా మిల్లెట్స్ను అధికంగా తింటున్నారు.

చిరు ధాన్యాల్లో అనేక రకాలు ఉన్నాయి. ఇందులో చాలా మంది తినేవాటిల్లో రాగులు కూడా ఒకటి. ఇక రాగుల అనగానే మనకు ఎరుపు రంగులో ఉండేవి గుర్తుకు వస్తాయి. కానీ తెలుపు రంగులో ఉండే రాగులు కూడా ఉంటాయి. వీటి వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. తెల్ల రాగుల్లో జింక్, క్యాల్షియం అధికంగా ఉంటాయి.

అందువల్ల ఎముకలు బలంగా ఉంటాయి. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే శరీరాన్ని యాక్టివ్గా ఉంచుతాయి. ముఖ్యంగా జ్వరం వచ్చిన వారు తెల్ల రాగులతో జావ చేసి తాగుతుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే తెల్ల రాగులతో చేసిన జావ శరీరానికి చలువ చేస్తుంది. వేడిని తగ్గిస్తుంది. డీహైడ్రేషన్ బారి నుంచి రక్షించబడతారు. తెల్ల రాగుల్లో ఐరన్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది.

రక్తహీనత తగ్గుతుంది. అలాగే నీరసం, అలసట తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ రాగులు ఎంతో మేలు చేస్తాయి. తెల్ల రాగుల్లో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్ను తగ్గిస్తుంది.

దయాబెటిస్ను అదుపులో ఉంచుతుంది. తెల్ల రాగుల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. శరీరం యాక్టివ్గా ఉండేలా చూస్తాయి.



# సినిమా చిత్రం

## అమీర్ ప్రయత్నం రాజమౌళిని ఆపలేదు !



ఇండియన్ సినిమాలో మహాభారతం లాంటి హిందూ మైథాలిజికల్ యాక్షన్ ను తెరకెక్కించడానికి రాజమౌళి కంటే బెటర్ డైరెక్టర్ మరొకరు ఉండరనేది కుండబద్దలు కొట్టి చెప్పొచ్చు. మహాభారతం ను ఐదు భాగాల ఫ్రాంచైజ్ గా తెరకెక్కిస్తానని, ఆల్రెడీ దా ని పై తనకు ఇప్పటికే ఓ ప్లాన్ ఉందని, తన సినిమాల్లో ఆఖరిగా మహాభారతమే వస్తుందని రాజమౌళి ఇప్పటికే స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. / కానీ ఇప్పుడు తాజా పరిణామాలు చూస్తుంటే రాజమౌళి డ్రీమ్ ప్రాజెక్టును మరొకరు తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. అది కూడా ఏ మాత్రం రాజమౌళి ప్రమేయం లేకుండా. రీసెంట్ గా బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన నిర్మాణంలో మహాభారతం ఆధారంగా ఓ సినిమా రానుందని, ఈ సంవత్సరమే ఆ ప్రాజెక్టు ప్రొడక్షన్ లోకి వెళ్లనుందని, ఎంతో భారీగా మహాభారతం ప్రాజెక్టు తెరకెక్కనుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పలు భాగాలుగా తెరకెక్కనుందని, పలువురు డైరెక్టర్లు దీని కోసం వర్క్ చేయనున్నారని, అన్ని భాగాల షూటింగ్ ఒకేసారి మొదల వుతుందని, భారీ స్థాయిలో వాటిని రూపొందించనున్నట్టు అమీర్ తెలిపారు. పాత్రల సారూప్యతల ఆధారంగా నటీనటులను సెలెక్ట్ చేయనున్నామని కూడా అమీర్ చెప్పారు. అయితే అమీర్ ప్రొడక్షన్ కాబట్టి దేశంలోని స్టార్ కాస్టింగ్ ఈ సినిమాలో భాగమయ్యే ఛాన్సుంది.

అయితే అమీర్ తెరకెక్కించే ఈ ప్రాజెక్టు సక్సెస్‌ఫుల్ గా తెరకెక్కి ఆడియన్స్ ను మెప్పిస్తే అది రాజమౌళి తీయబోయే సినిమాపై కచ్చితంగా ఎఫెక్ట్ చూపే అవకాశముంది. రాజమౌళి తెరకెక్కించినట్టు మహా భారతాన్ని మరెవరూ తీయలేకపోయినా ఆల్రెడీ ఆ కాన్సెప్ట్ లో వచ్చే మొదటి సినిమాగా అమీర్ ప్రాజెక్టు కు మంచి లాభం చేకూరే అవ కాశముంది. ఆల్రెడీ మహాభారతంపై అమీర్ ఖాన్ నుంచి సినిమా వస్తుంది కాబట్టి రాజమౌళి తన డ్రీమ్ ప్రాజెక్ట్ ను వదులు కుంటారని చెప్పలేం. ఎందుకంటే మహాభారతమనేది ఓ మహా సముద్రం. రాజమౌళికి ఉన్న టాలెంట్ కు అతను ఏ చిన్న పా యింట్ ను తీసుకోనైనా ఓ పెద్ద ఫ్రాంచైజ్ ను సృష్టించగలడనేది తెలిసిందే. కాక పోతే తన డ్రీమ్ ప్రాజెక్టును నిర్మిం చడానికి కాస్త టైమ్ తీసు కుంటాడని తెలు స్తోంది.

రాజమౌళి మహా భారతం పై సినిమా చేస్తే దాన్ని మించిన సినిమా మరోటి ఉండదని చెప్పొచ్చు.

## అమీర్ ప్రయత్నం రాజమౌళిని ఆపలేదు !




ఇండియన్ సినిమాలో మహాభారతం లాంటి హిందూ మైథాలిజికల్ యాక్షన్ ను తెరకెక్కించడానికి రాజమౌళి కంటే బెటర్ డైరెక్టర్ మరొకరు ఉండరనేది కుండబద్దలు కొట్టి చెప్పొచ్చు. మహాభారతం ను ఐదు భాగాల ఫ్రాంచైజ్ గా తెరకెక్కిస్తానని, ఆల్రెడీ దానిపై తనకు ఇప్పటికే ఓ ప్లాన్ ఉందని, తన సినిమాల్లో ఆఖరిగా మహాభారతమే వస్తుందని రాజమౌళి ఇప్పటికే స్వయంగా వెల్లడించిన విషయం తెలిసిందే. / కానీ ఇప్పుడు తాజా పరిణామాలు చూస్తుంటే రాజమౌళి డ్రీమ్ ప్రాజెక్టును మరొకరు తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. అది కూడా ఏ మాత్రం రాజమౌళి ప్రమేయం లేకుండా. రీసెంట్ గా బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన నిర్మాణంలో మహాభారతం ఆధారంగా ఓ సినిమా రానుందని, ఈ సంవత్సరమే ఆ ప్రాజెక్టు ప్రొడక్షన్ లోకి వెళ్లనుందని, ఎంతో భారీగా మహాభారతం ప్రాజెక్టు తెరకెక్కనుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పలు భాగాలుగా తెరకెక్కనుందని, పలువురు డైరెక్టర్లు దీని కోసం వర్క్ చేయనున్నారని, అన్ని భాగాల షూటింగ్ ఒకేసారి మొదలవుతుందని, భారీ స్థాయిలో వాటిని రూపొందించనున్నట్టు అమీర్ తెలిపారు. పాత్రల సారూప్యతల ఆధారంగా నటీనటులను సెలెక్ట్ చేయనున్నామని కూడా అమీర్ చెప్పారు. అయితే అమీర్ ప్రొడక్షన్ కాబట్టి దేశంలోని స్టార్ కాస్టింగ్ ఈ సినిమాలో భాగమయ్యే ఛాన్సుంది. అయితే అమీర్ తెరకెక్కించే ఈ ప్రాజెక్టు సక్సెస్‌ఫుల్ గా తెరకెక్కి ఆడియన్స్ ను మెప్పిస్తే అది రాజమౌళి తీయబోయే సినిమాపై కచ్చితంగా ఎఫెక్ట్ చూపే అవకాశముంది. రాజమౌళి తెరకెక్కించినట్టు మహాభారతాన్ని మరెవరూ తీయలేకపోయినా ఆల్రెడీ ఆ కాన్సెప్ట్ లో వచ్చే మొదటి సినిమాగా అమీర్ ప్రాజెక్టు కు మంచి లాభం చేకూరే అవకాశముంది. ఆల్రెడీ మహాభారతంపై అమీర్ ఖాన్ నుంచి సినిమా వస్తుంది కాబట్టి రాజమౌళి తన డ్రీమ్ ప్రాజెక్ట్ ను వదులు కుంటారని చెప్పలేం. ఎందుకంటే మహాభారతమనేది ఓ మహా సముద్రం. రాజమౌళికి ఉన్న టాలెంట్ కు అతను ఏ చిన్న పా యింట్ ను తీసుకోనైనా ఓ పెద్ద ఫ్రాంచైజ్ ను సృష్టించగలడనేది తెలిసిందే. కాకపోతే తన డ్రీమ్ ప్రాజెక్టును నిర్మించడానికి కాస్త టైమ్ తీసుకుంటాడని తెలుస్తోంది. రాజమౌళి మహాభారతంపై సినిమా చేస్తే దాన్ని మించిన సినిమా మరోటి ఉండదని చెప్పొచ్చు.

## వేట్టయాన్, ఎంపురాన్ ఇప్పుడు తుడరుమ్!




బాహుబలి - తరువాత తెలుగు సినిమా స్వరూపమే మారిపోయింది. ఆ తరువాత వచ్చిన సినిమాలు కూడా తెలుగు సినిమాని దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మార్చడంతో ఇండియన్ సినిమాపై చర్చ మొదలైంది. భాషల హద్దులని దాటి అంతా ఒక్కటేనని ఇది ఇండియన్ సినిమా అని అంతా చెప్పడం మొదలు పెట్టారు. ఒకప్పుడు ఇండియన్ సినిమా అంటే బాలీవుడ్ మాత్రమేననే అపోహలు తొలగిపోవడంతో అందరి దృష్టి టాలీవుడ్ పై పడింది. ఇదిలా ఉంటే పాన్ ఇండియా సినిమాల పరంపర మొదలైన తరువాత ఓ విచిత్రమైన అలవాటు మొదలైంది. ఇతర భాషల్లో స్టార్లు నటించిన సినిమాలని తెలుగులోనూ విడుదల చేయడం, వాటిని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం అనేది చాలా కాలంగా జరుగుతోంది. అయితే అప్పట్లో సినిమా విడుదలై సక్సెస్ అయిన తరువాత దాన్ని తెలుగులో డబ్బింగ్ చేసేవారు. కానీ %-%బాహుబలి%-% తరువాత ట్రెండు మారింది. ఒకేసారి ఇతర భాషలతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేస్తున్నారు. మరీ ముఖ్యంగా తమిళ, మలయాళ, కన్నడ సినిమాలు నేరుగా ఒకేసారి తెలుగులోనూ విడుదలవుతున్నాయి. అయితే ఇక్కడ ఓ విచిత్రం జరుగుతోంది. అదే మూవీ టైటిల్. తమిళ, కన్నడ, మలయాళ ప్రేక్షకులకు మాత్రమే అర్థమయ్యే టైటిల్స్‌ని యదాతదంగా తెలుగులోనూ పెట్టేస్తూ రిలీజ్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. %-%పొన్నియిన్ సెల్వన్%-%ని అదే పేరుతో రిలీజ్ చేశారు. అదేమంటే దానికి మించిన టైటిల్ ఈ సినిమాకి పెట్టడానికి లేదన్నారు. ఇదే పేరుతో రెండు భాగాలు విడుదల చేశారు. ఇక ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతూ కన్నడ మూవీ %-%కాంతార%-% కూడా అదే పేరుతో విడుదలైంది. దేవకళ నేపథ్యంలో సాగే సినిమా కాబట్టి, దీనికి మించిన టైటిల్ పెట్టడం కుదరదు కాబట్టి ఇదే టైటిల్‌ని తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ పెట్టి రిలీజ్ చేశారు. ఇక సూపర్‌స్టార్ రజనీ నటించిన %-%వేట్టయాన్%-% వంతు వచ్చింది. %-%వేట్టయాన్త%-% అటే వేటగాడు%-% ఇదే టైటిల్‌ని తెలుగులో పెట్టొచ్చు. కానీ అది జరగలేదు. అదే పేరుతో తెలుగులో రిలీజ్ చేశారు. మోహన్‌లాల్ నటించిన %-%ఎంపురాన్%-%ని కూడా అదే పేరుతో విడుదల చేయడం అందరిని షాక్‌కు గురిచేసింది. ఇప్పుడు ఇదే ఆనవాయితీని ఫాలో అవుతూ మోహన్‌లాల్ నటించిన మరో మూవీ %-%తుడరుమ్%-%. శోభన చాలా ఏళ్ల తరువాత మోహన్‌లాల్‌తో కలిసి నటిస్తున్న ఈ మూవీని ఇదే పేరుతో తెలుగులోనూ విడుదల చేస్తున్నారు. %-%తుడరుమ్%-% మలయాళ పదం. తెలుగులో ఏంటనేది ఎవరికీ అర్థం కాదు. అయినా సరే మా భాషలోని టైటిల్‌నే తెలుగులోనూ రుద్దేస్తాం అని మలయాళ, తమిళ సినీ వర్గాలు ఇలా తెలుగు ప్రేక్షకుల్ని కించపరచడం పలువురిని ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. హిందీపై యుద్ధం చేసే వారు సాటి తెలుగు భాషని ఇలా చులకన చేయడం ఏమీ బాగాలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## 'విశ్వంభర'కు ఇది ప్లస్సా మైనస్సా?





మెగాస్టార్ చిరంజీవి కొత్త చిత్రం 'విశ్వంభర' మొదలైనపుడు ఎంత హైప్ వచ్చిందో తెలిసిందే. 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకుడు కావడం.. 'జగదేక వీరుడు అతిలోక సుందరి' తరహా ఫాంటసీ కథ కావడం.. యువి క్రియేషన్స్ భారీ బడ్జెట్లో ఈ సినిమాను నిర్మిస్తుండడంతో మెగా ఫ్యాన్స్ ఎగ్జైట్మెంట్ మామూలుగా లేదు. చిరుకు సెకండ్ ఇన్నింగ్స్‌లో పెద్ద బ్రేక్ ఇచ్చే సినిమా అవుతుందని దీని మీద అంచనాలు ఏర్పడ్డాయి. కానీ టీజర్ రిలీజయ్యాక మొత్తం కథ మారి పోయింది. అందులో పేలవమైన విజువల్ ఎఫెక్ట్స్, విజువల్స్ చూశాక సినిమా చుట్టూ నెగెటివిటీ ముసురుకుంది.


దీంతో అప్పటిదాకా రెడీ అయిన విజువల్ ఎఫెక్ట్స్ కంటెంట్ అంతా పక్కన పెట్టి కొత్తగా వర్క్ చేయాల్సి వచ్చింది. ఈ కారణం గానే సినిమా నిరవధికంగా వాయిదా పడింది. అసలు వార్తల్లో లేకుండా పోయిన 'విశ్వంభర'ను మళ్లీ ప్రేక్షకుల దృష్టిలోకి తేవడానికి, హైప్ పెంచడానికి ప్రయత్నిస్తోంది చిత్ర బృందం. ఇందులో భాగంగానే ఇటీవల తొలి పాటను రిలీజ్ చేశారు. ఐతే అది యావరేజ్ అనిపించింది. తాజాగా ఈ సినిమా విజువల్ ఎఫెక్ట్స్ బడ్జెట్ గురించి మీడియాకు సమాచారం ఇచ్చారు. ఏకంగా రూ.75 కోట్లు ఎఫెక్ట్స్ కోసమే ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ఐతే ఒకప్పుడు ఇలా వీఎఫెక్స్ బడ్జెట్ గురించి వెల్లడిస్తే ఆశ్చర్యపోయి దాని గురించి చర్చించుకునేవారు జనం. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. బాహుబలి, కల్కి సహా పలు భారీ చిత్రాల్లో హాలీవుడ్‌కు ఏమాత్రం తీసిపోని ఎఫెక్ట్స్ చూసేశారు ప్రేక్షకులు. పైగా 'విశ్వంభర' వీఎఫెక్స్ ఖర్చు ఈ స్థాయికి వెళ్లడం వెనుక వేరే కారణాలున్నాయనే అనుమానాలు కూడా ఉన్నాయి. ముందు రూపొందించిన వీఎఫెక్స్ కంటెంట్ అంటే పక్కన పడేసి మళ్లీ వర్క్ చేయడం వల్ల బడ్జెట్ బాగా పెరిగిందని భావిస్తున్నారు. కాబట్టే వీఎఫెక్స్ బడ్జెట్ ఇంత భారీగా అయిందంటే ప్రేక్షకుల్లో పెద్దగా ఎగ్జైట్మెంట్ కనిపించడం లేదు. కాబట్టే ఈ 75 కోట్ల వీఎఫెక్స్ బడ్జెట్ వార్త ప్లస్ అవుతుందని చెప్పలేని పరిస్థితి.

## రూటు మార్చిన టాలీవుడ్ బిగ్‌స్టార్స్

సినిమా ఇండస్ట్రీకి చెందిన సెలబ్రిటీలు ఎక్కువగా హాలీడే ట్రిప్స్‌కి వెళ్లడం మనం చూస్తూ ఉంటాం. ముఖ్యంగా హీరోలు షూటింగ్ సమయంలో చాలా బిజీగా ఉండటం వల్ల ఫ్యామిలీతో సమయం గడిపేందుకు వారికి కుదరదు. అందుకే వారు షూటింగ్ లేనప్పుడు, ఏదైనా ప్రత్యేక రోజు సందర్భంగా హాలీడే ట్రిప్‌కి వెళ్లడం మనం చూస్తూ ఉంటాం. హీరోలు వారి ఫ్యామిలీ మెంబర్స్‌తో వెళ్లడంతో పాటు దర్శకులు సైతం ఫ్యామిలీతో ట్రిప్స్‌కి వెళ్లడం సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా చూస్తూ ఉంటాం. ఒకప్పుడు సెలబ్రిటీలు అమెరికా, బ్రిటన్ వంటి దేశాలకు వెళ్తూ ఉండేవారు. కానీ ఇప్పుడు రూటు మార్చారు. వారి కొత్త హాలీడే స్పాట్ దుబాయ్‌గా మారింది. ఈమధ్య కాలంలో స్టార్స్ మొదలుకుని చిన్న తెర సెలబ్రిటీల వరకు అంతా దుబాయి వెళ్లి అక్కడ ఎంజాయ్ చేసి వస్తున్నారు. టాలీవుడ్ స్టార్స్ కొందరు ఏకంగా అక్కడ భారీ మొత్తం ఖర్చు చేసి ఆస్తులను కొనుగోలు చేశారని తెలుస్తోంది. దుబాయ్ వెళ్లడానికి తక్కువ సమయం పడుతుంది, అంతే కాకుండా విమాన ప్రయాణ ఖర్చు కూడా అమెరికాతో పోల్చితే తక్కువ అవుతుంది. అందుకే సెలబ్రిటీలు దుబాయ్‌కి వెళ్లి కొన్ని రోజులు ఎంజాయ్ చేయాలని, హాలీడేస్‌ను అక్కడ గడపాలని అనుకుంటున్నారు. అందుకే దుబాయ్ ఈమధ్య కాలంలో టూరిజంలో దూసుకు పోతుంది. అల్లు అర్జున్‌తో పాటు మరికొందరు టాలీవుడ్ స్టార్స్, ఇండియన్ స్టార్స్ దుబాయ్‌లో ప్రాపర్టీ కొనుగోలు చేశారనే వార్తలు వస్తున్నాయి. పలువురు హీరోలు షూటింగ్ కి ముందు వారం లేదా అంతకు మించి ఎక్కువ రోజులు దుబాయ్‌లో చిల్ అవుతున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న డ్రాగన్ సినిమా షూటింగ్‌లో జాయిన్ కావడం కోసం ఎన్టీఆర్ ముందు దుబాయ్ వెళ్లి చిల్ అయిన విషయం తెల్సిందే. అల్లు అర్జున్ సైతం ఈ మధ్య కాలంలో దుబాయ్ ఎక్కువ సార్లు వెళ్తున్నారు. ఇతర దేశాలతో పోల్చితే దుబాయ్ అభివృద్ధిలో దూసుకు పోతుంది. షాపింగ్ కోసం కూడా దుబాయ్ వెళ్తున్న టాలీవుడ్ సెలబ్రిటీలు చాలా మంది ఉన్నారు. ప్రస్తుతం దుబాయ్‌లో అన్ని అంతర్జాతీయ మోడల్స్ ఔట్ ఫిట్స్ లభించడంతో పాటు, అక్కడ సరసమైన రేట్లకు లభిస్తాయని సమాచారం. ఇండియాలో ఉంటే స్వేచ్ఛగా ఉండలేని సెలబ్రిటీలు దుబాయ్ వెళ్లి కొన్నాళ్లు ప్రశాంతంగా ఉండాలని అనుకుంటారు. అందుకే అమెరికాతో పోల్చితే ఈ మధ్య కాలంలో ఎక్కువ శాతం మంది దుబాయ్ వెళ్తున్నారు. అమెరికాలో రేట్లతో పోల్చితే దుబాయ్ రేట్లు తక్కువ ఉంటాయని అంటున్నారు. మొత్తానికి అన్ని విధాలుగా టాలీవుడ్ సెలబ్రిటీలకు దుబాయ్ అనేది అనుకూలంగా ఉంది. అందుకే అమెరికా, బ్రిటన్, మాల్దీవ్స్ వంటి దేశాలకు వెళ్లకుండా ఇలా దుబాయ్ వెళ్తున్నారు. దుబాయ్ వెళ్లి కథ చర్చలు జరపడం మొదలుకని, షూటింగ్స్‌ను సైతం అక్కడ సునాయాసంగా చేసుకునేందుకు వీలు ఉండటంతో అక్కడ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు.







## విజయ్ 'జననాయగన్' బిజినెస్.. ఇదెక్కడి డిమాండ్ సామీ!



విజయ్ 'జననాయగన్' బిజినెస్.. ఇదెక్కడి డిమాండ్ సామీ! తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ రాజకీయ సమరానికి ముందు చేస్తున్న చివరి సినిమా 'జననాయగన్'. ఈ సినిమాపై ఫ్యాన్స్ లోనే కాదు, బిజినెస్ వర్గాల్లో కూడా భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు హెచ్.వినోద్ డైరెక్ట్ చేస్తున్నాడు. విజయ్ గత సినిమాలు టాక్ తో సంబంధం లేకుండా మార్కెట్ లో మంచి బిజినెస్ చేశాయి. ఇక పలు విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. / ఇప్పుడు 'జననాయగన్' ఈ విజయ పరంపరను కొనసాగించేందుకు రెడీ అవుతోంది. విజయ్ ఇప్పటికే పాలిటిక్స్ తో బిజీ అయ్యాడు. ఇక ఇదే చివరి సినిమా అంటున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేకంగా చూడాలని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే షూటింగ్ ఫినిష్ కాకముందే ఈ సినిమా ఓటిటి, శాటిలైట్, ఆడియో, థియేట్రికల్ హక్కులకు ఇప్పుడే భారీ బిడ్ లు వస్తున్నాయంటే డిమాండ్ ఏ రేంజ్ లో ఉందో అర్థమవుతోంది. తాజా సమాచారం ప్రకారం 'జననాయగన్' డిజిటల్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో రూ.121 కోట్లకు సొంతం చేసుకున్నట్లు టాక్. విజయ్ గత సినిమాల రైట్స్ ను కూడా ఇదే అమెజాన్ భారీ ధరకు తీసుకుంది. కానీ ఈసారి ఫైనల్ సినిమాగా ఉండటం, ప్రేక్షకుల్లో ఉన్న భారీ హైప్ వలన ఈ రేటు దక్కినట్లు తెలుస్తోంది. ఇది సౌత్ సినిమాల డిజిటల్ హిస్టరీలో ఒక రికార్డ్ స్థాయి డీల్ గా చెబుతున్నారు. అంతే కాదు, ఈ సినిమాకు సంబంధించిన శాటిలైట్ హక్కులు కూడా భారీ మొత్తానికి వెళ్లాయి. సన్ నెట్‌వర్క్ రూ.55 కోట్లకు ఈ హక్కులను దక్కించుకుందని సమాచారం. విజయ్ సినిమాలకు తమిళంలో మంచి టీవీ టీఆర్పీ ఉండటంతో ఈ డీల్ సెట్ అయినట్లు తెలుస్తోంది. ఇక థియేట్రికల్ హక్కుల విషయంలో రోమియో పిక్చర్స్ రాహుల్ దాదాపు రూ.90 కోట్లకు ఈ డీల్‌ను లాక్ చేసినట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. అది కూడా కేవలం తమిళనాడు రైట్స్ అని తెలుస్తోంది. ఆడియో హక్కుల విషయంలో దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో ఉన్న టీ సిరీస్ సంస్థ ముందుకొచ్చింది. ఇప్పటికే విజయ్ సినిమాల్లోని పాటలు యూట్యూబ్‌లో మిలియన్లలో వ్యూస్ సాధించగా, ఈసారి కూడా మ్యూజిక్ భారీగా హిట్ అవుతుందనే నమ్మకంతో టీ సిరీస్ రూ.15 కోట్లకు డీల్ క్లోజ్ చేసినట్లు సమాచారం. మొత్తంగా చూస్తే దళపతి విజయ్ 'జననాయగన్' సినిమా రిలీజ్‌కు ముందే దాదాపు రూ.260 కోట్లకు పైగా బిజినెస్‌ని లాక్ చేసినట్లు సమాచారం. ఇది విజయ్ కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్ హిస్టరీలోను ఒక గొప్ప రికార్డ్. ఇక ఈ సినిమాతో విజయ్ రాజకీయ రంగ ప్రవేశానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో, సినిమా విడుదల సమయంలో మరింత రాజకీయ రేఖలు కూడా స్పష్టంగా కనిపించే అవకాశముంది. మరి సినిమా కంటెంట్ ఎంతవరకు క్లిక్కవుతుందో చూడాలి.

## మాజీ సర్పంచ్ చలపతి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ పారిశుద్ధ్య పనులు




చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పులిగుండాల గ్రామపంచాయతీలో 99వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలోని 6వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ సోడి చలపతి ఆధ్వర్యంలో జరిగింది.స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాన్ని శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది మర్మం కృష్ణ, సరేశ్వరరావు, మడకం లక్ష్మణ్, శ్రీను, చిన్నబాబు, నాగరాజు, గంగరాజు తదితరులు పాల్గొని శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## టి పి సి సి జగ్గారెడ్డి ఆధ్వర్యంలో మిలాద్ ఇఫ్తార్ విందు



లోకల్ గైడ్ /సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు టి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఆధ్వర్యంలో కోర్టు వెనకాల మిలాద్ గ్రౌండ్లో లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున సంగారెడ్డి మరియు కంది మండల గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని సద్వినియోగం చేయగలరని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో పి రఘు గౌడ్ బ్లాక్ ప్రెసిడెంట్, సంగారెడ్డి,సిహెచ్ బుచ్చి రాములు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటి ని సందర్శించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.



నిర్మల్ :లోకల్ గైడ్ :బాసర ఐఐఐటి ని, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా, ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఆయన మాట్లాడుతూ, వర్సిటీలో జరుగుతున్న అడ్మిషన్ల ప్రక్రియ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్ల ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందో లేదో అధికారులను అడిగారు. విద్యార్థుల రక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. మహిళా విద్యార్థుల కొరకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బందిని నియమించుకునే ప్రక్రియలో తప్పనిసరిగా రిజర్వేషన్ పద్ధతిని పాటించాలని ఆదేశించారు. వివిధ అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడుతూ, వారికి అందిస్తున్న వసతులు, వారికి ఉన్న సమస్యలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు అధికారులు, చైర్మెన్, సభ్యులను సన్మానించారు. జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి, వైస్ చాన్స్ లర్ గోవర్ధన్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు అన్ని రంగాల్లో రాణించాలి రాగ్య అరుణ్ కుమార్




( లోకల్ గైడ్ షాద్ నగర్)జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో బీసీ జనసేన కార్యాలయాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, ఆర్.కృష్ణయ్య వారసుడు రాగ్య అరుణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీలు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత, మహిళలు మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. కళాశాలల్లో బీసీ విద్యార్థులకు తగిన సీట్లు కల్పించాలని కోరారు. యువత చిన్న వయసులోనే మత్తు పదార్థాలకు బానిస కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. బీసీలు అన్ని రంగాల్లో, ముఖ్యంగా ఉద్యోగాలు మరియు రాజకీయాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప, జిల్లా అధికార ప్రతినిధి స్రవంతి రాజ్, జిల్లా అధ్యక్షులు కాటన్ భాగ్యలక్ష్మి గౌడ్, జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేష్, షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీద రమేష్, బీసీ జాతీయ జనసేన మహిళా సీనియర్ నాయకురాలు బాస వరలక్ష్మి, నియోజకవర్గ సీనియర్ నాయకురాలు సౌజన్య, టౌన్ సీనియర్ నాయకురాలు మమత, నియోజకవర్గ సీనియర్ నాయకురాలు ఏలూరి వసంత, జిల్లా ఉపాధ్యక్షులు మొగిలేటి నరసింహులు, జిల్లా యువజన అధ్యక్షులు శివ ముదిరాజ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటయ్య సార్, సాయిలు, ఆగనూరు బసవప్ప, భైరమణి శంకరయ్య, బుజ్జమ్మ (ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షురాలు), సింధూర (టౌన్ అధ్యక్షురాలు), అరుణ్ సాయి, శ్రావణ్, ఈశ్వరయ్య, చెట్ల బాలరాజు, రాములు, కిషన్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు.. ప్రజల్లో ఉన్న భయాలు అధికారులు తొలగించాలి

### పెండింగ్ భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి:

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, మండల స్థాయి అధికారులు గ్రామాల్లో ప్రజల ఆందోళనలు తొలగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా, పలు రెవెన్యూ అంశాలపై తహసిల్దార్లతో జూమ్ కాల్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, ఈ విషయంలో ప్రజల భయాలు తొలగించాలని పేర్కొన్నారు. గృహవసరాల గ్యాస్ సిలిండర్లు పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని అన్ని మండలాల్లో పకడ్బందీగా అమలు పరచాలని పేర్కొన్నారు. అన్ని కార్యక్రమాలలో అధికారులు స్వయంగా పాల్గొంటూ, ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మండలాల్లో భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉంచకూడదని పేర్కొన్నారు. ఆయా పౌర సేవల ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం చేయకూడదని వివరించారు. మండల స్థాయి అధికారులంతా ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో, జూమ్ కాల్ ద్వారా జిల్లా ఎస్పీ జానకి షర్మిల పాల్గొన్నారు.

## 22న ప్రారంభం కానున్న రూ.300 కోట్ల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మంత్రుల పరిశీలన



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి14:(లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ ఫెడ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం



ప్రభాకర్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే. హైమావతి, ఆయిల్ ఫెడ్ ఎండీ యాస్మిన్ భాషా, సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, దేశంలోనే అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీని ఈ నెల 22న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదే రోజు రూ.40 కోట్లతో ఆయిల్ రిఫైనరీ యూనిట్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.రైతులు పంట మార్పిడి వైపు దృష్టి సారించి ఆయిల్ పామ్ సాగును పెంచాలని మంత్రి సూచించారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ఈ నెల 20, 21, 22 తేదీల్లో రైతు మేళా నిర్వహించి రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ ఫ్యాక్టరీ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, రైతులు ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి చూపాలని కోరారు.జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ, లాభదాయకమైన వ్యవసాయం కోసం రైతులు పంట మార్పిడి చేసుకొని ఆయిల్ పామ్ సాగు వైపు ముందుకు రావాలని సూచించారు.

## గ్యాస్ సిలిండర్ల కొరత ఉందని ప్రచారం చేస్తే చట్టరిత్యా చర్యలు తప్పవు తహసీల్దార్ సయ్యద్



ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ : ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలంలో గ్యాస్ సిలిండర్ల కొరత ఉందని వస్తున్న వార్తలు అసత్యమని తహసీల్దార్ సయ్యద్ సర్వేర్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా మండలానికి సరిపడా గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. కొంత మంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గ్యాస్ ఏజెన్సీల ద్వారా సకాలంలో సిలిండర్ల సరఫరా జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా, ఎవరైనా బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్లు విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంపై పర్యవేక్షణ కోసం ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ సయ్యద్ సర్వేర్ వెల్లడించారు.


## ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ సభ విజయవంతం చేయండి...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు,మాజీ శాసనసభ్యులు,ఎంసీపీఐయు పార్టీ వ్యవస్థాపకులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవం సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పిలుపునిచ్చారు.శనివారం కన్నెపల్లి మండలం,కొత్తపల్లి గ్రామంలోని అమరవీరుల స్తూపం వద్ద శతజయంతి సభల గోడ ప్రతులను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు కామ్రేడ్ ఓంకార్ తన ఆరున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఏ శక్తులకు లొంగ కుండా రాజకీయాలకు విలువలు అద్దిన రాజకీయ దురంధరుడు అని,నిత్యం ప్రజల కోసం జీవించిన ఆయనను శత్రువు హత్య దాడులు చేసిన చావుకు తలవంచని మృత్యుంజయుడనీ,ప్రజా సమస్యలపై చట్టసభలలో ప్రజాగణం వినిపించిన అసెంబ్లీ టైగర్ గా తెలుగు రాష్ట్రాల ప్రజల మెచ్చిన నిస్వార్థ ప్రజా సేవకుడు అని అన్నారు.ఈ సభ జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు,ప్రజాతంత్ర వాదులు,వివిధ రాజకీయ వర్గాలు,కవులు,కళాకారులు,మహిళలు,యువజనులు విద్యార్థులందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం దుర్గం రామకృష్ణ,కామెర రాజారాం,దుర్గం జనంత తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పదవతరగతి పరీక్షలు పక్కడ్ బంధీగా ఏర్పాట్లు, నిర్వహణ

-మండల విద్యాశాఖ అధికారి డి. జయరాజు




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 14 : సింగరేణి (కారేపల్లి ) మండలం లో పదవతరగతి విద్యార్థులకు పరీక్షలను మొత్తం 3 కేంద్రాలల్లో మౌలిక వసతులను కల్పిస్తూ పక్కడ్ బంధీగా ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్షలను నిర్వహిస్తున్నట్లు సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి వత్తిళ్లకు గురికాకుండా పరీక్షలను మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు మధ్యలో 4 రోజులు సెలవలు ఉండే విధంగా విద్యాశాఖ ప్రణాళికను రూపొందించింది అన్నారు.పరీక్ష సమయానికి 9:30 రావాల్సి ఉన్న 5 నిమిషాలు ఆలస్యం గా వచ్చిన ఎక్సక్యూస్ చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు ప్రశాంత వాతావరణం చక్కటి గాలి, వెలుతురు, త్రాగునీరు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేవిధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు, విద్యార్థులు మొబైల్స్, ఎలక్ట్రికల్ వస్తువులు భద్రపరచ్చుటకు స్ట్రాంగ్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రానికి దెగ్గరలోని సుమారు 100 మీటర్ల దూరం లో ఉన్న జిరాక్స్ సెంటర్ లను మూసివేయ్యాలని నిర్వహణ సిబ్బంది కీ తెలిపినం, ఎవ్వరైనా ఉలంగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది . అలాగే పరీక్ష కేంద్రానికి సమీపంలో ఒక్కరు



లేదా ఇద్దరు ఉండే విధంగా పోలీస్ సిబ్బంది తో 144 సెక్షన్ నిర్వహించడం జరుగుతుంది అనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక కారేపల్లి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ ) పరీక్షల ఏర్పాట్లను పక్కడ్ బంధీగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారో లేదో అనీ ప్రత్యేకంగా చొర్వతీసుకొని తనిఖీ చేసి, విద్యార్థులకు భయపడకుండా మనోధైర్యాన్ని నిప్పుతూ చిరునవ్వుతో ఆల్ ద బెస్ట్ చెప్పినాడు.

## శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కారం-2026 వనజ బలసాని కి అవార్డును రవీంద్ర భారతిలో ప్రధానం చేశారు



కుత్బుల్లాపూర్ మార్చి 14 (లోకల్ గైడ్ ప్రతినిధి)రవీంద్ర భారతి లోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ తెలుగు భాష చైతన్య సమితి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కారం-2026 అందజేయడం జరిగింది. వనజ బలసానికి ఉగాది నమస్కారం 2026 అవార్డుతో ఘన సత్కారంశ్రీ రవీంద్ర భారతిలో చేయటం జరిగింది.తెలుగు భాషా, సాహిత్య సేవలో విశేషకృషి చేస్తున్న ప్రముఖ సాహితీవేత్త శ్రీమతిబలుసాని వనజ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతి శాఖ వారుశ్రీ పరాభవ నామ సంవత్సరప్రతిష్ఠాత్మక ఉగాది పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలుహృదయపూర్వక అభినందనలుతెలియజేశారుహైదరాబాద్లోని దిల్సుఖ్నగర్ నివాసిగా ఉన్న శ్రీమతి వనజ ఉస్మానియావిశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ను పూర్తిచేసి ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించిప్రస్తుతం విశ్రాంతి జీవితంగడుపుతున్నారు.సాహిత్యం, కవిత్వం, వ్యాస రచనలపై ప్రత్యేక ఆసక్తి కలిగిన ఆమె స్వీయ భాణిలో భక్తి గీతాలనురచించి గానం చేయడం (వాగ్గేయకారుడిగా)ద్వారా ఆధ్యాత్మిక సందేశాలను ప్రజలకు చేరవేస్తున్నారు.వివిధ టీవీ ఛానళ్లలో ప్రవచనాలు అందిస్తూ ఆధ్యాత్మిక వేత్తగా గుర్తింపు పొందారు. యూట్యూబ్ ఛానల్ద్వారా సామాజిక అంశాలు, పురాణాలు, ఆధ్యాత్మిక విలువలు, సమాజ సమస్యలపై అవగాహనకలిగించే అనేక గీతాలు, సందేశాలను అందిస్తున్నారు.ఆమె కవితలు, వ్యాసాలు, పాటలు పలుదినపత్రికలు, వార్తాపత్రికల్లో ప్రచురితమై పాఠకుల ప్రశంసలు అందుకున్నాయి. కవి సమ్మేళనాల్లోపాల్గొని అనేక ప్రశంస పత్రాలు, అవార్డులు, నగదు బహుమతులు అందుకున్నారు. ఇప్పటివఆమెకు రాష్ట్రపతి అవార్డు, మాతృభాషపై విశిష్ట మహిళా పురస్కారం, ప్రతిభా పురస్కారం, నారీ శక్తిపురస్కారం వంటి గౌరవాలు లభించాయి.ఆమె రచనలలో "సంకీర్తన భక్తి గీతాలు", "వనజా గీతవనం" (కవితా సంపుటి) ప్రత్యేక ప్రాచుర్యం పొందాయి. తెలుగు భాష, సాహిత్య అభివృద్ధికి ఆమెచేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవని పాల్గొన్న బట్టలు పేర్కొన్నారు. బడే , నరసింహారెడ్డిబితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ భాషా డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు

## స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం(గుట్ట) నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. కూరపాటి ప్రదీప్ కుమార్

ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : ఖమ్మం నగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (గుట్ట) చైర్మన్‌గా ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎండోమెంట్ అధికారి సమత, ఈవో జగన్మోహన్ రావు సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు, నిర్వహించి దేవస్థానం చైర్మన్‌గా డా. ప్రదీప్ కుమార్ తో పాటు ఇతర సభ్యులు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సభ్యులు తెలిపారు. దేవస్థానం కమిటీ సభ్యులుగా కర్నాటి రాధిక, చిన్ని మధుసూదన్ రావు, చల్లా మధుసూదన్ రావు, మోర్ల శ్రీనివాస్, మందడపు సాయి వెంకటకృష్ణ, కొల్లా నాగేందర్, చారుగుండ్ల రవికుమార్, పంతం సీతారాములు, శనగవరపు ప్రసాద్ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొని నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రారంభం..

: మండల కేంద్రంలో శనివారం నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం అయినట్లు ఎంఈఓ బలరాం తెలిపారు. మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. బాలికల పాఠశాల బాలుర పాఠశాల శ్రీ వాణిశ్రీ మందిర్ అలాగే కౌకుంట్ల మండల కేంద్రంలో కూడా పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు అందరు కూడా హాజరు అయినట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. పరిష కేంద్రం దగ్గర విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని ఏర్పాటు కూడా చేయడం జరిగింది అని ఆయన తెలిపారు.

## పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్..

మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం వద్ద రోడ్డు పనుల్లో భాగంగా నాలుగో వార్డ్ కు వెళ్లే మంచినీటి సరఫరా మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిపోయినది. దీనివల్ల ఆ వార్డు ప్రజలకు నీటి సమస్య ఏర్పడకుండా అన్ని విధాల చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. పగిలిపోయిన మిషన్ భగీరథ పైప్ లైన్ మున్సిపల్ చైర్మన్ అధికారులు పరిశీలించారు. ఎండాకాలంలో ప్రజలకు ఎటువంటి నీటి సమస్య ఉండకుండా ఉండేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## కిష్టారం గ్రామసభలో రభస

### సింగరేణి వసతి గ్రహాలకు గ్రామం మీదుగా 32 కే.వి విద్యుత్ లైన్ తిరస్కరణ.

### గ్రామ సభలో అంబేద్కర్ నగర్ శైలో బంకర్ బాధితుల ఆందోళన.

### గ్రామస్తుల నిర్ణయం మేరకు నడుచుకోవాలని సింగరేణి అధికారులకు మట్టా దయానంద్ సూచన.

:మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి అప్పారావు ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సభలో గ్రామంలో ఏర్పాటు చేసిన సింగరేణి ఉన్నత అధికారుల గృహ సముదాయాలకు గ్రామం మీదుగా 32 కె.వి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని దానికి గ్రామస్తులు సహకరించాలని సింగరేణి అధికారులు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను గ్రామస్తులు ముక్తకంఠంతో నిరాకరించారు. తమ గ్రామం మీదుగా అధిక తీవ్రత గల విద్యుత్ తీయగలను ఏర్పాటు చేయవద్దని, సింగరేణి కార్యకలాపాలతో తమ గ్రామం తీవ్రంగా నష్టపోయిందని, కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమపై విద్యుత్ రేడియేషన్ తో ఇబ్బందులకు గురి చేయొద్దని సింగరేణి యాజమాన్యానికి తేల్చి చెప్పారు. మాజీ ప్రజా ప్రతినిధులకు అవగాహన లోపంతో గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి సమీపాన నిర్మించిన శైలో బంకర్ కాలుష్యంతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ఆ సమస్యను పరిష్కరించకుండా మరో సమస్య మా గ్రామంపై తేవద్దని ఉద్ఘాటించారు. గ్రామ సభకు హాజరైన అంబేద్కర్ నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ మూడు నెలలలో ఎస్సీ,బీసీ కాలనీలకు శైలో బంకర్ సమస్య నుండి శాశ్వత పరిష్కారం చూపిస్తామని 34 రోజుల మహా ధర్నాను సింగరేణి అధికారులు, ప్రభుత్వ నాయకులు విరమింప చేశారని, సంవత్సరం గడిచిన తమ సమస్యకు పరిష్కారం లేదని ఆందోళనకు దిగారు. సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తే కాలనీవాసుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని, తర్వాత జరిగే నష్టానికి సింగరేణి సంస్థ బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రభుత్వ రంగ సంస్థ ఆ సంస్థకు భూగర్భ నిక్షేపాలు త్రవ్వి తీసుకోవడం పై ఎంత అధికారం ఉందో తవ్వకాలలో నష్టపోయిన బాధితులను ఆదుకునే బాధ్యత అంతకంటే ఎక్కువ ఉన్నదని గుర్తు చేశారు. సింగరేణి అధికారుల గృహ సముదాయలకు 32 కె.వి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడంలో ప్రజల అభిప్రాయమే శిరోధార్యమని, ప్రజల నిర్ణయాన్ని గౌరవించాలని సింగరేణి అధికారులకు సూచించారు. అంబేద్కర్ నగర్ శైలో బంకర్ కాలుష్యం సమస్య గురించి స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఈనెల జరగనున్న శాసనసభ సమావేశాలలో మరోసారి ప్రస్తావించి జిల్లా మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తారని దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జే.వి.ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, ఎలక్ట్రికల్ ఏ.ఈ శరత్, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన తాటి.

:దమ్మపేట మండలం గడుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులను శనివారం బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పరామర్శించి విద్యార్థుల ఆరోగ్య వివరాలను అక్కడ ఉన్న వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనశాలను పరిశీలించి విద్యార్థులకు అందజేసే నిత్యవసర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి వారిని మీ కన్నబిడ్డ లాగా చూసుకోవాలని వార్డెన్ కు, మిడ్ డే మీల్స్ వర్కర్లకు సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 90 పాఠశాలలో గత కొద్ది నెలలుగా 127 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం వందలాది మంది పైగా విద్యార్థులు అస్వస్థతకు గురికావడం, సంక్షేమ హాస్టళ్ల అధ్వాన పరిస్థితికి అద్దం పడుతుందని విమర్శించారు. అలానే మన అశ్వారావుపేట నియోజకవర్గంలో కూడా దాదాపు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు,

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499